# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - బుధవారం 9 జూలై 2025 | సంపుటి:9 | సంచిక:192 | పేజీలు:8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


## 67 మందిని రక్షించిన కుక్క



హిమాచల్ ప్రదేశ్‌లోని మండి ప్రాంతంలో ఘటన 2

## ఆటల్లో రికార్డు సృష్టించిన హీరోయిన్



ట్రయథ్లాన్‌లో డబుల్ ఛాంపియన్‌షిప్ 8

## క్రిటికల్ మినరల్స్‌ను కాపాడుకోవాలె

### వాటిని ఏ ఒక్క దేశానికీ సొత్తుగా మారనీయొద్దు

- బ్రిక్స్ దేశాలకు మోడీ పిలుపు
- పర్యావరణ పరిరక్షణకు సంపన్న దేశాలు మరిన్ని నిధులివ్వాలె
- 'బ్రిక్స్' కూటమిని పునర్నిర్వచించేందుకు భారత్ కృషి చేస్తుందని చెప్పిన ప్రధాని

2



# జలాలే మన సంపద

### నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా



- జూలై మొదటివారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం
- రాయలసీమ రతనాలసీమ కావాలని మల్లన్నను ప్రార్థించా...
- ఆయన ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షం
- సముద్రంలో కలిసే నీటిని రెండు తెలుగురాష్ట్రాలు వాడుకుంటే సస్యశ్యామలం
- భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం
- సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం

**శ్రీశైలం, జూలై 8మనం న్యూస్:** 'పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

**నిండిన ప్రాజెక్టును చూస్తే మనసు ఆహ్లాదంగా ఉంది**

'నా జీవితంలో ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. జూలై నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలా

...మిగతా 2లో



## ఇంద్రకీలాద్రిపై వైభవంగా శాకంభరీ ఉత్సవాలు

### శాకంభరీ ఉత్సవాల ప్రత్యేక ప్రసాదం కదంభం

### కదంభం ప్రసాదం తయారీ పరిశీలించిన ఈవో శీనా నాయక్



**విజయవాడ పశ్చిమ, జూలై 08 (మనం న్యూస్):** వివిధ పురాణాల్లో అమ్మవారి ప్రత్యేక రూపంగా శాకంభరీ దేవిగా పేర్కొన్న ప్రకారం, లోకంలో కరువు కాటకాలు సంభవించినప్పుడు దుర్గాదేవి శతాక్షి గా అవతరించి కాయగూరలు, ఆకు కూరలు భక్తులకు అనుగ్రహించిన విధంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనకదుర్గమ్మ వారి సన్నిధిలో శాకంభరీ ఉత్సవాలు ఆరంభించాలని 2007 లో అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్ సంకల్పించి, ప్రధాన అర్చకులు, ఇతర వైదిక ప్రముఖులు బృందంగా వెళ్లి వరంగల్ భద్ర కాళీ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శాకంభరీ ఉత్సవాల ఆనవాయితీ, శాస్త్ర ప్రమాణాలు పరిశీలించారు. అనంతరం ఇంద్రకీలాద్రి పై 2007 ఆషాఢ మాసం లో మొట్ట మొదటి సారిగా శాకంభరీ ఉత్సవాలు నిర్వహించారు. ఆలయ అలంకరణ, ప్రసాదం నిమిత్తం అవసరమైన కూరగాయలు రైతులు, వ్యాపారులు స్వచందంగా దేవస్థానంనకు విరాళముగా ఇస్తూ ప్రతి యేటా ఉత్సవాలు ఘనంగా జరగడానికి సహకరిస్తున్నారు. శాకంభరీ ఉత్సవాలు అనగానే బెజవాడ వాసులకు అమ్మ సన్నిధిలో వితరణ చేసే కదంభం ప్రసాదం స్మరణలో ఉంటుంది. కాయగూర ముక్కలు, బియ్యం, కందిపప్పు ప్రధాన దినుసులు గా సిద్ధం

...మిగతా 2లో

## పేదరికాన్ని రూపుమాపడంలో కలిసికట్టుగా పని చేయాలి



### మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం,8.జూలై (మనం న్యూస్):** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్షిప్ (పి 4) విధానం ద్వారా పేదల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

మంగళవారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి మచిలీపట్నం నియోజకవర్గానికి సంబంధించి పి-4 కార్యక్రమం అమలుపై పట్టణ, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు, పార్టీ నాయకులు తదితరులతో సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమ ఉద్దేశాన్ని వారు వివరించి, సలహాలు, సూచనలు కోరారు. మంత్రి మాట్లాడుతూ, పి 4 ప్రపంచంలోనే ఒక గొప్ప కార్యక్రమం అని పేర్కొంటూ, మెరుగైన సమాజ నిర్మాణం కోసం రూపకల్పన చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడిన వ్యక్తుల సహకారంతో దిగువ కుటుంబాలను పైకి

...మిగతా 2లో



## బెంగళూరులో నారా లోకేశ్ పర్యటన

## విశాఖకు రెండు ప్రాజెక్టులు

**బెంగళూరు:** ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ రియాలిటీ సంస్థ సత్వా గ్రూప్ ముందుకొచ్చింది. విశాఖలో 30 ఎకరాల్లో, రూ.1,500 కోట్లతో వాంటేజ్ మిక్స్‌డ్ క్యాంపస్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా

...మిగతా 2లో

## ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేందుకు జగన్ కుట్రలు: మంత్రి పయ్యావుల

**అమరావతి:** ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ కుట్రలు పన్నుతున్నారని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జగన్ అండ్ కో చేస్తున్న కుట్రలను దేశద్రోహంగా పరిగణించి వారిపై కేసులు నమోదు చేయాలని సీఎం చంద్రబాబును ఆయన కోరారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో పయ్యావుల మాట్లాడారు.పెట్టుబడులను

...మిగతా 2లో

## అన్నదాతా సుఖీభవ.. ఈనెల 13 వరకు ఫిర్యాదుల స్వీకరణ: వ్యవసాయశాఖ



**అమరావతి:** 'అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్' పథకానికి అర్హుల జాబితాను ఏపీ ప్రభుత్వం సిద్ధం చేసింది. అర్హత ఉన్న రైతుల జాబితాను సంబంధిత రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయశాఖ తెలిపింది. ఈ మేరకు ఆ శాఖ సంచాలకులు ఢిల్లీరావు ఓ ప్రకటనలో తెలిపారు. ''అన్నదాత సుఖీభవ పోర్టల్, మన మిత్ర వాట్సప్‌లో ఆధార్ నంబర్ ద్వారా రైతులు అర్హతను తెలుసుకోవచ్చు. ఆధార్ నంబర్‌ను మన మిత్ర వాట్సప్ నంబర్ 95523 00009కు పంపితే వివరాలు లభ్యమవుతాయి. రైతు పేరు లేనిపక్షంలో అర్హత ఉందని భావిస్తే రైతు సేవా కేంద్రంలో అర్జీతో పాటు పత్రాలు సమర్పించాలి. అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని గ్రీవెన్స్ మాడ్యూల్‌లోనూ ఫిర్యాదును నమోదు చేయొచ్చు. ఈనెల 13 వరకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. ఈ సమాచారం రైతులకు మరింత చేరేలా సిబ్బంది ముమ్మర ప్రచారం చేయాలి'' అని ఢిల్లీరావు పేర్కొన్నారు.



## ప్రసన్నకుమార్ రెడ్డిపై చర్యలు తప్పవు: మంత్రి ఆనం

**అమరావతి, జులై 08:** ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా.. ఆ పార్టీ నేతల వైఖరితోపాటు భాషలో ఏ మాత్రం మార్పు రాలేదని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై నెల్లూరు జిల్లా వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి ఆనం మంగళవారం అమరావతిలో కాస్తా ఘాటుగా స్పందించారు. సభ్య సమాజం తలదించుకునేలా మహిళా శాసనసభ్యురాలి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నట్లు చెప్పారు.మహిళలపై ఇష్టానుసారంగా మాట్లాడే సంస్కృతి తగదంటూ వైసీపీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. మహిళల ఆత్మగౌరవాన్ని వైసీపీ నేతల మాటలు తూట్లు పొడుస్తున్నాయనడంలో సందేహమే లేదన్నారు. వైసీపీ నాయకుడు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు.

## విదేశీ విద్యార్థులకు 'బ్యూటిఫుల్' షాక్

### కొత్త చట్టంతో 'వీసా ఫీజు'ల భారం పెంచుతున్న అమెరికా



**హైదరాబాద్, జూలై 8:** పన్నుల్లో కోత, వ్యయ నియంత్రణలు, వీసా ఫీజులను పెంచే లక్ష్యంతో అమెరికా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' చట్టరూపం దాల్చిన విషయం తెలిసిందే. దీని ద్వారా వీసా దరఖాస్తుదారులపై అదనపు భారం పడనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నాన్-ఇమిగ్రెంట్లకు కొత్తగా 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు'ను డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ తప్పనిసరి చేసింది. అంతేకాకుండా 2026 నుంచి దీన్ని మరింత పెంచేలా నిబంధనలు రూపొందించారు. ఇమిగ్రేషన్ సేవల సంస్థ ఫ్రాగోమెన్ నివేదిక ప్రకారం.. నాన్-ఇమిగ్రెంట్ వీసా జారీ చేసే సమయంలో 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు' కింద 250 డాలర్లు తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది. భవిష్యత్తులో ఈ రుసుమును పెంచే అధికారం డీహెచ్ఎస్ కు కల్పించారు. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారంగా 2026 నుంచి ఏటా దీన్ని పెంచే అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఫీజును తగ్గించడం కానీ, రద్దు చేయడం కానీ ఉండదు. అయితే, కొన్ని పరిమితులకు లోబడి డీహెచ్ఎస్ మినహాయింపు ఇచ్చే అవకాశముంది. ఐ-94 గడువు ముగిసే ఐదు రోజుల కంటే ముందు (కొనసాగింపునకు లేదా స్టేటస్ మార్పు కోసం దరఖాస్తు

...మిగతా 2లో

# జలాలే మన సంపద..

(మొదటి పేజీ తరువాయి)

- రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్
- హామీలన్నీ అమలు చేస్తున్నాం...అభివృద్ధికి కులం, మతం ఆటంకిగా మారకూడదు
- నీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం...గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల



మారిన శ్రీశైలం ప్రాజెక్టును చూస్తుంటే మనసు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలిసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జల హారతి ఇచ్చా. భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం. నీటితో రాయలసీమ జలాశయాలన్నీ కళకళ్లాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215 టీఎంసీల నింపొచ్చు. రోజుకు 17 టీఎంసీల చొప్పున వరద నీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ కూడా నిండింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు

'భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద..జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం' అని అన్నారు.

### మరో వారంలో జీడిపల్లికి నీళ్లు

'నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సాగు బాగుండాలంటే నీళ్లుండాలి. అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. ఒక్క సీమలోని ప్రాజెక్టులకే రూ.12,500 కోట్లు వెచ్చించాం. కానీ గత ప్రభుత్వం నా రాయలసీమ..నా రాయలసీమ అని కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక్క హంద్రీనీవాకే రూ.3,890 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. 11వ తేదీనే పంపులు ప్రారంభించి 15వ తేదీన జీడిపల్లికి నీళ్లు తీసుకెళ్తాం. సీమలోని సాగునీటి ప్రాజెక్టులపై పేటెంట్ హక్కు ఎన్డీయే ప్రభుత్వానిదే. హంద్రీనీవా, గాలేరు నగరి, గండికోట...ఇలా అన్ని ప్రాజెక్టులు మన ప్రభుత్వమే నిర్మించింది.' అని సీఎం గుర్తు చేశారు.

### రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి

'నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది' అని సీఎం ఆకాంక్షించారు.

### పోలవరం వల్లే సీమకు నీళ్లు

'2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా...గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి...ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం...ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు.' అని సీఎం వివరించారు.

### సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్

'సీమకు ఏం చేయాలో నా వద్ద బ్లూ ప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా సీమలో రహదారి వ్యవస్థ ఉంది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను హార్టికల్చర్ హబ్గా మార్చుతాం. గతంలో సీమలో జొన్నలు, సజ్జలు, రాగులు తినేవారు...ఎన్టీఆర్ వచ్చాక రూ.2లకే కేజీ బియ్యం ఇచ్చాక అందరూ తెల్ల అన్నంకు అలవాటు పడ్డారు. కానీ ఇప్పుడు ఆహారంలో మార్పులు వచ్చి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పండ్లకు మంచి డిమాండ్ వచ్చింది. దానికి అనుకూలమైన ప్రాంతం మన రాయలసీమ. గతంలో మన ప్రభుత్వం ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఇప్పుడు మళ్లీ 90 శాతం సబ్సిడీ అందిస్తున్నాం.' అని సీఎం అన్నారు.

### ఏ జిల్లాకు ఏం చేయాలో స్పష్టత ఉంది

'ఎప్పుడూ లేని విధంగా సీమకు పరిశ్రమలు తరలి వస్తున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు అవుతున్నాయి. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీతో కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఏ జిల్లాకు ఏం చేయాలో నాకు స్పష్టత ఉంది. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, కాళహస్తి, కాణిపాకం, అహోబిలం, కడప దర్గా, మంత్రాలయం, పుట్టపర్తి వంటి ఆలయాలు మనకు పెద్ద ఆస్తులు. రాయలసీమలో ఆధునిక దేవాలయాలైన శ్రీశైలం ప్రాజెక్టు, జీడిపల్లి, పీఏబీఆర్, పెన్నార్, చాగల్లు, గండికోట, బ్రహ్మంసాగర్, భైరవానితిప్ప, గొల్లపల్లి, అడవిపల్లి, అవుకు, సర్వారాయసాగర్, మల్లెమడుగు, కండలేరు, సోమశిల వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. అన్ని రిజర్వాయర్లను నేను దేవాలయాలుగా భావిస్తున్నా. కోరికలు తీర్చమని, చల్లగా చూడాలని దేవుడికి పూజలు చేస్తాం. రిజర్వాయర్లకు, జలాశయాలకు కూడా పూజలు చేస్తే భూతల్లి కూడా చల్లగా ఉండి మన సంపదను పెంచుతుంది' అని అభిప్రాయపడ్డారు.

### పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

'ప్రాధాన్యతా క్రమంలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం. నదులు అనుసంధానం చేయాలి. వంశధార-పోలవరం, పోలవరం - బనకచర్లకు నీళ్లు రావాలి. అప్పుడు కృష్ణానదికి ఎక్కువ నీళ్లు రాకపోయినా కరవు ఉండదు. తెలుగుగంగ, కేసీ కెనాల్, ఎస్ఆర్బీసీ, నగరి గాలేరు, హంద్రీనీవా కింద ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలో 1,004 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం 554 టీఎంసీ నీళ్లు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్నాయి. మరో 450 టీఎంసీలు వస్తే రాష్ట్ర జలాశయాలన్నీ కళకళలాడతాయి. మన ఆదాయం పెంచుకోవడానికి మెట్ట పంటలు కూడా వేయాలి.' అని పిలుపునిచ్చారు.

### ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం

'ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. ఆదాయాన్ని పెంచి సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తున్నాం. గత ప్రభుత్వానికి రూ.వెయ్యి పెంచడానికి 5 ఏళ్లు పట్టింది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తున్నాం. కిడ్నీ పేషంట్లకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. 204 అన్న క్యాంటీన్లు పెట్టాం. మరో 70 క్యాంటీన్లు ప్రారంభిస్తాం. అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదాన సత్రాలు ప్రారంభిస్తాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాము. రైతులకు కూడా అన్నదాత సుఖీభవ అందిస్తాం. మహిళలు జిల్లాలో ఎక్కడ తిరగాలన్నా ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు' అని ప్రకటించారు.

### భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం

'సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అదనంగా ఇవ్వాలంటే నీటి సంపద పెంచుకోవాలి. సాగునీటి సంఘాలు, డ్వాక్రా, విద్యా కమిటీలు నేనే తీసుకొచ్చాను. రాష్ట్రంలో 6,047 సాగునీటి సంఘాలు, 267 పంపిణీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలున్నాయి. ఈ సంఘాలన్నింటితో త్వరలో అమరావతిలో సమావేశం నిర్వహిస్తాం. ఏం చేయాలో చెప్పి అధికారాలు, నిధులు సమకూర్చుతాం. చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, జలాశయాల నుంచి వచ్చే నీళ్లన్నీ వాడుకుంటాం. భూగర్భ జలాలు కూడా పెంచుకుని భూమిని కూడా జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు వెయ్యి అడుగులకు పడిపోయాయి. అందుకే సాగునీటికి సంఘాలకు బాధ్యతలు అప్పగించి పెంచేందుకు చర్యలు ప్రారంభిస్తాం' అని అన్నారు.

### ప్రజలే ప్రత్యక్ష దేవుళ్లు

'రైతులు ముందుకొస్తే పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తాం. ఉత్పత్తి అయిన విద్యుత్తులో రైతులు వినియోగించుకోగా మిగిలింది ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. నేను తెచ్చే ప్రతి విధానం ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికే. జలాశయాలన్నీ నీళ్లతో నిండాలని, పుష్కలంగా నీరు అందుబాటులో ఉండాలని మల్లికార్జునస్వామిని కోరుకుంటున్నా. పరోక్షంగా వరాలు ఇచ్చేది దేవుడు...ప్రత్యక్షంగా సహకరించేది ప్రజా దేవుళ్లు. మంచి పనులకు కులం, మతం, ప్రాంతం అడ్డం రాకూడదు. ఏ ప్రభుత్వ

విధానాల వల్ల మీకు మంచి జరుగుతుందో చూసుకుని మద్ధతుగా నిలిస్తే మీ పిల్లల భవిష్యత్ బాగుంటుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా శాకంభరీ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

చేసే కదంభం ప్రసాదం ఈ మూడు రోజులు ఇంద్రకీలాద్రి పై ప్రత్యేకమని చెప్పవచ్చు. ఉదయం 6 నుండి రాత్రి 9 వరకు నిరంతరం భక్తులకు ఉచిత ప్రసాదం గా కదంభం అందిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనా నాయక్ తెలిపారు. మంగళవారం నాడు మధ్యాహ్నం కదంభం తయారీ ప్రదేశం సందర్శించి పలు సూచనలు చేశారు. దేశంలోని పలు ప్రాంతాల నుండి ఈ ప్రత్యేక పండగకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. మొదటి రోజైన మంగళవారం ఆలయ అలంకరణ, కదంభం ప్రసాదం తయారీ నిమిత్తం సుమారు 50 టన్నుల కూరగాయలను వినియోగించారు. . గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన దాతల నుండి కూరగాయలను ఆలయ సిబ్బంది సేకరించారు. కూరగాయల సేకరణ నిమిత్తం 10 రోజులు నుండి ఆలయ సిబ్బంది శ్రమిస్తున్నారు. ప్రధాన ఆలయంలో కనకదుర్గ అమ్మవారు, మహా మండపం లో ఉత్సవ మూర్తి, ఉపాలయాలల్లో దేవతా మూర్తులంతా హరిత వర్ణంతో శోభిల్లుతున్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 వరకు ప్రత్యేక, అంతరాలయ దర్శనాలను రద్దు చేసినట్లు ఈవో శీనా నాయక్ ప్రకటించారు. భక్తులరద్దీ దృష్ట్యా దేవాలయ సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించారు. దేవాలయ సిబ్బంది సెలవులను రద్దు చేశారు.

# బొల్లవరం గ్రామంలోసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**గడివేముల, జూలై 8(మనంన్యూస్):** మండలంలోని కె.బొల్లవరం గ్రామంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యకమంలో కె.బొల్లవరం టీడీపీ నాయకురాలు గడివేముల క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల సుభద్రమ్మ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి



కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు అందజేసి, సూపర్ సిక్స్ పథకాలతో సహ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, రాష్ట్రాన్ని మళ్లీ సంక్షేమ,అభివృద్ధిపథంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు బత్తుల ప్రతాప రెడ్డి , గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు తలారి బాలచంద్రుడు , గ్రామ టీడీపీ జనరల్ సెక్రటరీ కొండరాజు నాగరాజు బూత్ ఇంచార్జి లు , మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేందుకు జగన్ కుట్రలు: మంత్రి పయ్యావుల

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుకునేందుకు మెయిల్స్ పెట్టించారు. ''ప్రజల్లోకి అసత్యాలు తీసుకెళ్లేందుకు బుగ్గన ప్రెస్‌మీట్‌లు పెడుతుంటే జగన్ 'ఎక్స్'లో పోస్టులు చేస్తున్నారు. ప్రజలు తమకు ఓట్లేయలేదనే అక్కసును రాష్ట్రంపై చూపుతూ కుట్రలు పన్నుతున్నారనేందుకు బలమైన ఆధారాలే ఉన్నాయి. నిధుల సమీకరణ కోసం ఏపీఎండీసీకి రూ.9వేల కోట్ల బాండ్లపై తప్పుడు ఫిర్యాదుతో రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడాలనుకున్నారు. దీనిని అడ్డుకునేందుకు విదేశాల్లో పనిచేస్తున్న ఉదయ్‌భాస్కర్ అనే వైకాపా అభిమానితో మెయిల్స్ పెట్టించారు. పెట్టుబడిదారులు దీన్ని సీరియస్‌గా తీసుకోకపోవడంతో బుగ్గన, జగన్ ప్రెస్‌మీట్లు, ఎక్స్‌లో పోస్టులతో రంగంలోకి దిగారు. అవి వర్కౌట్ కాకపోవడంతో వైకాపా నేత లేళ్ల అప్పిరెడ్డితో న్యాయస్థానంలో పిటిషన్ వేయించారు. ఆ పాచిక కూడా పారకపోవడంతో ఎంపీ వైవీ సుబ్బారెడ్డితో ఫిర్యాదు చేయించారు.

ఈ కుట్ర వల్ల 4 గంటల్లో రావాల్సిన ఆర్థికపరమైన అనుమతులు 15 రోజుల ఆలస్యంగా వచ్చాయి. ఏ తప్పూ చేయలేదు కాబట్టి విచారణ పూర్తవ్వాలని వేచి చూశాం. జగన్ హయాంలో తాకట్టుపెట్టి మరీ రుణాలు తీసుకున్న జాబితా బయటపెట్టాలా? సెబీ, ఆర్బీఐ ఇప్పుడు ఇచ్చిన క్లీన్‌చిట్‌పై వైకాపా నేతలు ఏం సమాధానం చెబుతారు?'' అని మంత్రి పయ్యావుల కేశవ్ నిలదీశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పయ్యావుల తెలిపారు. రాష్ట్రం బాగుండాలని ఉద్యోగులు పడిన తపన, వాళ్లు చేసిన పోరాటాలు తమకు తెలుసన్నారు.

# క్రిటికల్ మినరల్స్‌ను కాపాడుకోవాలె

**రియో డి జెనీరో, జూలై 8:** అత్యాధునిక సాంకేతిక సాధనాల తయారీలో కీలకమైన ఖనిజాలను (క్రిటికల్ మినరల్స్) ఏ దేశమూ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోకుండా అడ్డుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. వాటిని ఇతరులపై ఆయుధాలుగా ఉపయోగించుకునే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. ఆ ఖనిజాల సరఫరా గొలుసులను ఏర్పాటుచేసుకునేందుకు కలిసికట్టుగా కృషిచేయాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. బ్రెజిల్ దేశ నగరమైన రియో డి జనీరోలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా 'బహుళ పక్షవాదం, ఆర్థిక వ్యవహారాలు, కృత్రిమ మేధ'పై బ్రిక్స్ ఏర్పాటుచేసిన సమావేశంలో మోడీ ప్రసంగించారు. క్రిటికల్ మినరల్స్ రంగంలో చైనా జిత్తులమారి విధానాలను అవలంబిస్తోందని, ఆ ఖనిజాల ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని కొంతకాలంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రధాని తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు), బ్యాటరీ స్టోరేజ్, డ్రోన్ల వంటి అత్యాధునిక సాంకేతిక ఉత్పత్తుల తయారీలో కీలకమైన లిథియం, నికెల్, గ్రాఫైట్ వంటి ఖనిజాలను క్రిటికల్ మినరల్స్ గా పిలుస్తారు.

### భారత్ లో 'ఏఐ ఇంపాక్ట్ సదస్సు'

రోజువారీ కార్యకలాపాల్లో కృత్రిమ మేధ(ఏఐ) వినియోగంతో జీవితం బాగా మెరుగవుతుందని.. అదే సమయంలో అది దుర్వినియోగమయ్యే ప్రమాదం కూడా ఉందని మోడీ హెచ్చరించారు. డిజిటల్ కంటెంట్ వాస్తవమో కాదో ధ్రువీకరించుకునేందుకు అంతర్జాతీయ ప్రమాణాలను రూపొందించుకోవాల్సిన అవసరముందన్నారు. ఇదే ప్రధానాంశంగా తీసుకుని వచ్చే ఏడాది భారత్ లో 'ఏఐ ఇంపాక్ట్ సదస్సు'ను నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రధాని ప్రకటించారు.

### గ్లోబల్ సౌత్కు మరింత చేయూతనిద్దాం..

గ్లోబల్ సౌత్ దేశాలకు బ్రిక్స్‌పై కొన్ని అంచనాలు, ఆశలున్నాయని వాటిని నెరవేర్చేందుకు అందరమూ కలిసికట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. బ్రిక్స్ శాస్త్ర పరిశోధనల భాండాగారం ఏర్పాటును కూడా మోడీ ప్రతిపాదించారు.

### పర్యావరణ రక్షణ సంపన్న దేశాల ప్రత్యేక బాధ్యత..

పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు, ప్రస్తుత ఆర్థిక వనరుల లభ్యతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన ప్రత్యేక, ముఖ్యమైన బాధ్యత అభివృద్ధి చెందిన దేశాలపై ఉందని మోదీ అన్నారు. అందుకోసం ధనిక దేశాలు మరిన్ని నిధులు కేటాయించాలని పిలుపునిచ్చారు. వాతావరణంలో ప్రతికూల మార్పుల వల్ల ఆహార, ఇంధన, ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్న దేశాలకు అండగా నిలవాలన్నారు. వచ్చే ఏడాది బ్రిక్స్ అధ్యక్ష స్థానంలో భారత్ మానవతా విధానాలకు అగ్ర ప్రాధాన్యమిస్తుందని ఉద్ఘాటించారు. బ్రిక్స్ 'బిల్డింగ్ రెసీలియన్స్ అండ్ ఇన్నొవేషన్ ఫర్ కొవాపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే కొత్త రూపంలో పునర్నిర్వచించేందుకు ఢిల్లీ కృషి చేస్తుందని చెప్పారు. 'పర్యావరణం, కాప్-30, ప్రపంచ ఆరోగ్యం'పై బ్రిక్స్ నిర్వహించిన సమావేశంలో మోదీ ప్రసంగించారు. 'జి-20' అధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడు దక్షిణార్ధ గోళం (గ్లోబల్ సౌత్) అంశాలకు భారత్ ప్రాధాన్యమిచ్చిన సంగతిని ఆయన గుర్తుచేశారు. బ్రిక్స్ పగ్గాలు చేపట్టాక కూడా ప్రజలే కేంద్ర బిందువుగా ఉండే విధానాలను భారత్ అనుసరిస్తుందన్నారు.

### భవిష్యత్తుపై విశ్వాసం కల్పించాలి

అభివృద్ధి చెందిన దేశాలకు భవిష్యత్తుపై ఉన్నంత విశ్వాసాన్ని ఇతర దేశాలకూ కల్పించాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ.. పారిస్ వాగ్దానాలను గడువులోగా పూర్తిచేసిన తొలి దేశం భారతేనని గుర్తుచేశారు. 2070 కల్లా 'నెట్ జీరో' సాధించాలన్న లక్ష్యాన్ని అందుకునేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

## బ్రిక్స్‌కు మద్దతిచ్చే దేశాలపై 10% అడిషనల్ టాక్స్

### హెచ్చరించిన ట్రంప్.. కౌంటరిచ్చిన చైనా

వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరిని అవలంబిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుసరిస్తున్న అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే దేశాలపై 10% అదనపు సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. ఇందులో మినహాయింపులేవీ ఉండవని స్పష్టం చేశారు. 'ట్రూత్ సోషల్'లో ఈ మేరకు పోస్ట్ పెట్టారు. ఏకపక్ష సుంకాల పెంపుపై బ్రిక్స్ కూటమి ఆదివారం ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ట్రంప్ ఈ మేరకు స్పందించారు.

### బ్రిక్స్ ఘర్షణ కోరుకోదు.. కానీ..

బ్రిక్స్కు మద్దతిచ్చే దేశాలపై అదనపు సుంకాలు విధిస్తామన్న ట్రంప్ హెచ్చరికపై చైనా ఆచితూచి స్పందించింది. బ్రిక్స్ ఘర్షణను కోరుకునే కూటమి కాదని స్పష్టం చేసింది. ఏ ఒక్క దేశాన్నీ అది లక్ష్యంగా చేసుకోదని కూడా పేర్కొంది. వాణిజ్య/సుంకాల యుద్ధంలో విజేతలెవరూ ఉండరని వ్యాఖ్యానించింది. చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ బీజింగ్లో విలేకరుల సమావేశంలో ఈ మేరకు మాట్లా

# పేదరికాన్ని రూపుమాపడంలో కలిసికట్టుగా పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)




తీసుకురావాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని, తద్వారా 2029 నాటికి సమాజంలోని పేదరికాన్ని జీరో స్థాయికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ప్రణాళిక ద్వారా పేదరిక నిర్మూలన, సమాజ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం అందించేందుకు సాధ్యమవుతుందన్నారు. పి 4 పథకం సమాజంలోని అగ్రశేణి 10 శాతం ధనవంతులను ప్రోత్సహించి, దిగువన ఉన్న 20 శాతం పేద ప్రజలను దత్తత తీసుకొని వారికి మద్దతు ఇచ్చేలా చేస్తుందని, ధనవంతులు మార్గదర్శిగా వ్యవహరిస్తూ దిగువన ఉన్న బంగారు కుటుంబాలకు చేయూతనందించేలా చేస్తుందన్నారు.

ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్లో 19,17,151 బంగారు కుటుంబాలు గుర్తించగా, అందులో 1,64,546 బంగారు కుటుంబాలను 10,343 మంది మార్గదర్శిలు దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. కృష్ణాజిల్లాలో 68,948 బంగారు కుటుంబాలను గుర్తించగా, అందులో 2,723 బంగారు కుటుంబాలను 3,44 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని, మచిలీపట్నం నియోజకవర్గంలో 9,778 బంగారు కుటుంబాలు గుర్తించామని, అందులో 398 బంగారు కుటుంబాలను 106 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో 76 గ్రామ వార్డు సచివాలయాలు ఉన్నాయని, డివిజన్ ఇన్చార్జిల సహకారంతో సిబ్బంది వారి పరిధిలో ఉన్న మార్గదర్శిలను గుర్తించాలని, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వారికి వివరించి ప్రోత్సహించాలని సూచించారు. మచిలీపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మూలన కాలేదని, అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని పేదరికాన్ని జీరో స్థాయికి తీసుకురావాలనే లక్ష్యంతో పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

జీవితంలో ఉన్నతంగా స్థిరపడిన ధనికులను గుర్తించి, పేదలను దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి కృషి చేయడం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అన్నారు. బంగారు కుటుంబాలుగా గుర్తించిన వారిలో అవసరం ఉన్నవారికి ఆర్థిక సహాయం లేదా వస్తు సేవల రూపంలో చేయూత అందించడం, పిల్లల చదువుకు ఖర్చును భరించడం, ఇళ్ళ నిర్మాణాలకు సహకారం అందించడం, యువతకు ఉపాధి కల్పించడం తదితర సేవలను మార్గదర్శిల ద్వారా అందించి పేదల స్థితిగతులను మార్చాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి సచివాలయ పరిధిలోని దేశ విదేశాలలో స్థిరపడిన ధనికులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, మచిలీపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి మార్కెటింగ్ ఏడి ఎల్ నిత్యానంద, మండల ప్రత్యేక అధికారి పౌరసరఫరాల సంస్థ డీఎం శివరాం ప్రసాద్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, తహసిల్దార్ మధుసూదన్ రావు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జిలు, పార్టీ నాయకులు, పట్టణ గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బెంగళూరులో నారా లోకేశ్ పర్యటన

## విశాఖకు రెండు ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. బెంగళూరు పర్యటనకు వెళ్లిన నారా లోకేశ్ సత్వా గ్రూప్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అక్కడికి గంటల వ్యవధిలోనే పెట్టుబడులు పెట్టబోతున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రాజెక్టులో భాగంగా గ్రేడ్ ఏ ఆఫీసులు, రెసిడెన్షియల్ యూనిట్లు, స్టార్ అర్బన్ వసతులు ఏర్పాటు చేయనున్నారు. విశాఖ నగరాభివద్ధిలో సత్వా క్యాంపస్ ఓ మైలురాయిగా నిలవనుంది.

మరోవైపు విశాఖలో జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఏఎన్ఎస్ఆర్ సంస్థ ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఇవాళ ఉదయం మంత్రి లోకేశ్ సమక్షంలో ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్యాంపస్ ద్వారా 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించనుంది. దీంతో ఒక్క రోజులోనే విశాఖ నగరానికి మంత్రి నారా లోకేశ్ ఒకే రోజు రెండు ప్రాజెక్టులను తీసుకొచ్చినట్లయింది. వీటి ద్వారా 35 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి.

# 67 మందిని రక్షించిన కుక్క

**మండి, జూలై 8:** వరదలతో సర్వస్వం కోల్పోతున్న హిమాచల్ ప్రదేశ్‌లో ఒక కుక్క తన అరుపుతో 67 మంది ప్రాణాలను కాపాడి ప్రశంసలు పొందుతోంది.

భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. అక్కడ సియతి అనే గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు నరేంద్ర మాట్లాడుతూ.. ''మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే, ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల ఇండ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో మా ఇండ్లన్నీ దానికింద నేలమట్టమయ్యాయి.' అని ఆయన తెలిపారు.

# విదేశీ విద్యార్థులకు 'బ్యూటిఫుల్' షాక్

(మొదటి పేజీ తరువాయి)

**చేసుకోకుండా) అమెరికాను వీడే వారికి..**

ఐ-94 గడువు కంటే ముందే చట్టపరంగా కొనసాగింపు, శాశ్వత నివాస అనుమతి లభించిన వారికి మాత్రమే వీసా ఇంటిగ్రిటీ ఫీజు రీఫండ్ అవకాశం ఉంటుంది.

### విదేశీ విద్యార్థులపై తీవ్ర ఆర్థిక భారం..

అమెరికాలో చదువులు, ఉద్యోగం కోసం వచ్చే వారిపై ఈ చట్టం ప్రభావం చూపనుంది. ముఖ్యంగా అంతర్జాతీయ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, టూరిస్టులు, హెచ్ 1బీ వీసాపై వచ్చే ఉద్యోగులకు ఆర్థికంగా కొంత భారంగా మారనున్నట్లు తెలుస్తోంది. వీసా ఇంటిగ్రిటీ ఫీజుతోపాటు ఐ-94, ఈఎస్టీఏ, ఈవీయూఎస్ ఫీజులు కూడా పెరగనున్నట్లు సమాచారం.

# ఉపాధి హామీ పథకంతో కొబ్బరి చెట్ల సాగు

- పండ్ల తోట రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం
- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి రూరల్, జూలై 8(మనం న్యూస్):** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున పండ్ల తోటల పెంపకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, దుర్గ సముద్రం నందు మునికృష్ణయ్య అనే రైతు పొలంలో కొబ్బరి చెట్లు కలెక్టర్ చేతులు మీదుగా నాటడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 5 ఎకరాలు లోపు ఉన్న ఎస్సి ,ఎస్టి, చిన్న, సన్నకార రైతులుఈ పథకానికి అర్హులు అని తెలిపారు. జిల్లాలో నేడు 500 ఎకరాలలో కొబ్బరి చెట్లు నాటేల లక్ష్యంగా చేసుకొని నాటడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో ఈ పథకం ద్వారా ఒకే రకమైన పంటల పెంపకం కాకుండా రైతులకు నచ్చిన విధంగా వివిధ రకాల పండ్ల తోటల పెంపకం చేపడుతున్నామని తెలిపారు. పండ్ల తోటల పెంపకానికి నిర్వహణ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అనంతరం పశువుల నీటితొట్టెను పరిశీలించి వేసవికాలంలో పశువులకు దాహం తీర్చేందుకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, తాసిల్దార్ రామాంజనేయులు నాయక్, ఎంపీడీవో రామచంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో ఉడిపి అదమారు మఠం పీఠాధిపతులు



**తిరుచానూరు, జూలై 8(మనం న్యూస్):** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఉడిపి అదమారు మఠం పీఠాధిపతులు శ్రీ విశ్వప్రియ తీర్థ స్వామీజీ, శ్రీ ఈషాప్రియ తీర్థ స్వామీజీ దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఉడిపి అదమారు మఠం పిఠాధిపతి శ్రీ విశ్వప్రియ తీర్థ స్వామీజీ, శ్రీ ఈషాప్రియ తీర్థ స్వామీజీ కి చిన్న మర్యాదతో ఆలయం వద్ద డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తిని దర్శనం చేసుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి వేద ఆశీర్వాదం చేశారు. అనంతరం, ఆశీర్వాదం మండపంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు.

# ప్రసన్న మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం, జూలై 8(మనం న్యూస్):** మహిళలను గౌరవించడం సామాజిక బాధ్యత, సంస్కారం, సభ్యత మహిళలను ఆడబిడ్డలుగా భావించే సంస్క ృతి మన ది. గౌరవప్రదంగా జీవించే హక్కు పౌరు లందరికీ మన రాజ్యాంగం కల్పించింది. వ్యక్తి గౌర వాన్ని కాపాడడం ప్రజాస్వామ్య కర్తవ్యం. కానీ, వైసీపీ నేతలు హేయమైన వ్యాఖ్యలతో, అసభ్య పదజాలం తో మహిళలను రోజుకో విధంగా అవమానిస్తున్నారు అని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.మహిళలు పిశాచులు, సంకరజాతి అని సజ్జల రామకృష్ణారెడ్డి... రాష్ట్రంలోని మహిళలు వేశ్యలంటూ వైసీపీ ఉగ్రవాదులు నిస్సిగ్గు గా, అత్యంత అవమానకరంగా మాట్లాడుతున్న జగన్ రెడ్డి ఏ రోజు ఖండించకుండా, స్పందించకుండా ఇంకా ప్రోత్సహించేలా రెచ్చకొట్టే వ్యాఖ్యలు చేస్తున్నా రు. ప్రకాశం జిల్లా పొదిలిలో జగన్ పర్యటన సం దర్భంగా శాంతియుతంగా నిరసన చేస్తున్న మహిళ లపై బీరు బాటిల్స్‌తో దాడి చేయించాడు.ఇప్పుడు సొంత పార్టీ నేతతో మహిళా ఎమ్మెల్యేపై విష ప్రచా రానికి తెరలేపారు. మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట అని ఆయన అన్నారు. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అశ్లీల పదజాలాన్ని ఖండించలేదు అంటే జగన్ రెడ్డి మహిళలను అవమానించడమే.. మహిళలు అంటే జగన్ రెడ్డికి గౌరవం లేదు. ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నీ సొంత కుటుంబసభ్యులు స్వాగతిస్తారా? జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. మహిళలను చులకనగా చూడటం, వారిపై తప్పుడు ప్రచారం చేయడం వంటి సమాజంలో మహిళల గౌరవాన్ని దెబ్బతీసే కుట్రే. మహిళలను కించపరిచే, అడుగడుగునా అవమానపరిచే నీచ సంస్క ృతిని పెంచి పోషిస్తున్నది నిస్సందేహంగా జగన్ రెడ్డే.సొంత చెల్లెలు చీర కట్టుకోవడంపైనా మాజీ సీఎం జగన్ అండ్ కో విమర్శలు చేశారు. ఆడవాళ్లు ఎందుకు పనికి రారు అన్న విధంగా మేం గాజులు తొడుక్కొని కూర్చో లేదని వైసీపీ నేత జక్కంపూడి రాజా మాట్లాడుతాడు.చీర గాజులు పంపిస్తానంటూ మాజీ మంత్రి రోజా మహిళ అయి ఉండి మహిళలను తక్కువ చేసి మాట్లాడుతారు. ఓ టివి డిబెట్‌లో పంచుమర్తి అనురాధను ఆడదానివని కూడా చూడను అంటారు, చూస్తుంటే మీ వైసిపి యొక్క పార్టీ సిద్ధాంతాలు ఆడవారిని కించపరచడం అవహేళన చేయడం, అమర్యాదగా మాట్లాడటం మీ యొక్క పార్టీ విధి విధానాలు సిద్ధాంతాలుగా ఉన్నాయని ఆయన అన్న అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన జగన్ రెడ్డికి మహిళల త్యాగాలు, గొప్పతనం గురించి ఏం తెలుస్తుంది? మహిళల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా మహిళలను వేశ్యలతో పోలుస్తూ, అమరావతిని వేశ్యల రాజధాని అంటూ వైసీపీ ప్రేరేపిత సైకోలు నీచాతినీచంగా మాట్లాడిన జగన్ రెడ్డి ఖండించకుండా నిస్సిగ్గుగా వారికి మద్దతు పలికారు. జగన్ రెడ్డి అండతోనే ప్రసన్నకుమార్ రెడ్డి లాంటి వ్యక్తులు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు. నిత్యం ఏదో ఒక విధంగా రాష్ట్రంలో అలజడులు సృష్టించి, వారే దాడులు చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు అని పెట్టుబడులు రాకుండా చేసి రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించటమే వైసీపీ కుట్ర. కూటమి ప్రభుత్వం ఇటువంటి క్రూర మృగాలపై కఠిన చర్యలు తీసుకుంటుంది. వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జగన్ రెడ్డి బేషరతుగా మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. మహిళల ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. మహిళాలోకాన్ని కించపరిచే వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు అన్నారు.

# అర్జీలపై ప్రత్యేక దృష్టి అవశ్యం

- సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు అవసరం
- పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్
- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి కలెక్టరేట్, జూలై 8(మనం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, మండల తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అర్జీలు పరిష్కారంపై జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎకు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల కనుగుణంగా సీజనల్ వ్యాదులు ప్రబలకుండా, పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా నగరపాలక సంస్థ, మునిసిపల్ , పంచాయత్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మెడికల్ అధికారులు పిహెచ్సి ల పరిధిలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలన్నారు.

ఒకటో తరగతి నుండి ఇంటర్ వరకు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు కలసి జిల్లా నందు ఈ నెల 10న నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్ 2.0 ను పండగ వాతావ రణంలో జరిపి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబందిత శాఖల అధికారులు సమన్వయము చేసుకొని పిల్లల తల్లిదండ్రులను, ప్రజా ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. ఇందుకు సంబందించి ఇదివరకే విద్యా శాఖ ద్వారా జారి చేసిన సూచనలను తప్పని సరిగా పాటించాలన్నారు. పి 4లో భాగంగా ప్రతి జిల్లా అధికారి, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలన్నారు. ఈ శనివారం లోపు ప్రతి రెవెన్యు డివిజన్ లో కనీసం 20 మందికి తక్కువ కాకుండా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. తాను కూడా కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోని నక్కల కాలనీలో మూడు కుటుంబాలను గుర్తి0చానన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వ0 రైతు కుటుంబానికి రూ. 14,000/- కేంద్ర ప్రభుత్వం రూ. 6000/- వెరసి మొత్తం రూ.20,000/- ఆర్ధిక సహాయం అందించనున్నారు. ఆ మొత్తాలను ఈ నెల 17వ తేదీన విడుదల చేయాలని తెలిపారని, ఇందులో భాగంగా తహశీల్దార్ లాగిన్స్ లో దాదాపు 58,000 రికార్డ్స్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇందుకు ఒకటి రాంగ్ డేటా కారణం కాగా, ఒక రైతుకి వేరొకరి ఆధార్ నెంబర్ లింక్ కావడం, రైతుల ఆధార్ నంబర్లను లాండ్ రికార్డ్స్‌కి లింక్ చేయకపోవడం, మూడోది చాలా మంది రైతులకు ఒకే ఆధార్ నెంబర్ ఉండడం, అట్లాగే చాలా మంది రైతులకు ఒకే ఎక్కౌంట్ ఉండడం ఇలా వివిధ కారణాల వల్ల అవన్నీ కూడా తహశీల్దార్ లాగిన్ కు ఫార్వర్డ్ చేయడం జరిగిందన్నారు. వీటిని త్వరగా సరిచేసి సాధ్యమైనంత ఎక్కువ మంది అర్హత కలిగిన రైతులకు లబ్ది కలిగించేలా చూడాలన్నారు. జిల్లాలో 10,000 సిసిఆర్సి కౌలు రైతుల లక్ష్యానికి గాను దాదాపు ఇప్పటి వరకు 4500 చేసామని మిగిలిన 5500 మందికి కూడా ఈ అన్నదాత సుఖీభవ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోజ్ మాండ్, డీఆర్డీఏ పీడీ శోభన్ బాబు, డ్వామా పీడీ శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రాజు, ఎంప్లాయిమెంట్ అధికారి రమణ, ఎక్సైజ్ శాఖ అధికారి వాసుదేవ చౌదరి, మార్కెటింగ్ శాఖ అధికారి సురేంద్ర, పశుసంవర్ధక శాఖ అధికారి డా.ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో ముగిసిన జ్యేష్ఠాభిషేకం



**తిరుపతి, జూలై 8(మనం న్యూస్):** తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో మంగళవారం స్వామి వారికి కవచ సమర్పణతో జ్యేష్టాభిషేకం ఘనంగా ముగిసింది. ఉదయం సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు కల్యాణమండపంలోకి వేంచేపు చేశారు. ఉదయం 08 గంటల నుండి 11.30 గంటల వరకు శతకలశ స్నపనం, మహాశాంతి హోమం, తిరుమంజనం, సమర్పణ, కవచ ప్రతిష్ట, ఆరగింపు, అక్షతారోహణం నిర్వహించి బ్రహ్మఘోష వినిపించారు. అనంతరం శాత్తుమొర్రై, ఆస్థానం తదుపరి మధ్యాహ్నం 12.30 గంటల నుండి 4.30 గంటల మధ్య స్వామి అమ్మ వార్లకు కవచ సమర్పణ చేశారు. అంతకుముందు తిరుమంజనంలో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, పంచామృతం, చెరకు, వివిధ రకాల పండ్లరసాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 గంటల నుండి 6.30 గంటల వరకు ఉభయ నాంచారులతో కలసి శ్రీవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో టీటీడీ ఆలయాల పెద్ద జీయర్ స్వామి, చిన జీయర్ స్వామి, డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో కె.ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ చిరంజీవి ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మరపురాని మహానేతకు ఘనంగా జన్మదిన వేడుకలు

- వాడ వాడలా కేక్ కట్ చేసి సంబరాలు
- ప్రతి మండల కేంద్రంలో పేదలకు అన్నదానం



**చంద్రగిరి, జూలై 8(మనం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 7.30 గంటల నుంచే వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఆయా గ్రామాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చెపట్టారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో వైఎస్ఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పలు చోట్ల పేదలకు అన్నదానం చేసి వైఎస్ఆర్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రగిరి మండల కేంద్రంలో భారీ కేక్ కట్ చేసిన నాయకులు జన్మదిన వేడుకలకు హాజరైన నేతలు, కార్యకర్తలతో కలసి అల్పాహారం వితరణ చేశారు. అలాగే పాకాల మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలం లింగేశ్వరనగర్ పంచాయతీలో మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి పేదలు అందరికీ అన్నదానం చేశారు. చంద్రగిరి, పాకాల, తిరుపతి రూరల్ మండలాల్లో జరిగిన వైఎస్ఆర్ జయంతి వేడుకలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరై పార్టీ నేతలు, కార్యకర్తలతో సరదాగా గడిపారు. అనంతరం మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయా ప్రాంతాలకు చేసిన మంచిని గుర్తు చేసుకున్నారు.

### పండుగలా జన్మదిన వేడుకలు

మహానేత వైఎస్ఆర్ జన్మదిన వేడుకలను ప్రతి పంచాయతీలో పండుగలా జరుపుకున్నారు. మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విగ్రహాలు లేని చోట చిత్ర పటాలను ఏర్పాటు చేసుకున్న గ్రామస్తులు స్వీట్లు పంచుకుని వైఎస్ఆర్ ప్రజలకు చేసిన మంచి గురించి గుర్తు చేసుకున్నారు. మహానేత జన్మదినం సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నేతలు, కార్యకర్తలు ఆయా మండల కేంద్రాల్లో తమదైన శైలిలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పర్యటించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాలు పంచుకుని పార్టీ నేతలు, కార్యకర్తలకు అండగా నిలబడ్డారు.అనంతరం చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో పేసెంట్లకు స్వీట్స్, పండ్లను పంపిణీ చేశారు.

చంద్రగిరిలో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో యంపిపిలు హేమేంద్రకుమార్ రెడ్డి,మూలం బాబు, వైఎస్సార్ సిపి నాయకులు మల్లం చంద్రమౌళిరెడ్డి, కొటాల చంద్రశేఖర్ రెడ్డి,వైఎస్ యంపిపి బొజ్జా వెంకటరత్నం,అగరాల దేవారెడ్డి, చెంగల్రాయులు,బోస్,శంకర్ యాదవ్, చెంచుమోహన్ యాదవ్,మస్తాన్, వైసిఆర్,పిసిఆర్, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,మాదవరెడ్డి,అగరాల భాస్కర్ రెడ్డి,రాజయ్య,పాకాల చరణ్,ఒంటి శివారెడ్డి,నిరంజన్,కోటి రెడ్డి,అమాసనాగేశ్వరరావు, మదన్, చంద్రారెడ్డి, అజయ్,సూరి,సాదిక్ భాష,తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ అన్యమత ఉద్యోగస్తుడు సస్పెన్షన్



**తిరుపతి, జూలై 8(మనం న్యూస్):** టీటీడీలో తిరుపతి మార్కెటింగ్ గౌడన్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఏ.రాజశేఖర్ బాబు ప్రవర్తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అతనిని సస్పెండ్ చేస్తూ మంగళవారం టీటీడీ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. తిరుపతి జిల్లా పుత్తూరులోని స్వగ్రామంలో రాజశేఖర్ బాబు ప్రతీ ఆదివారం స్థానిక చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నారని అతనిపై పిర్యాదులు అందాయి.

ఈ వ్యవహారంతో టీటీడీ ఉద్యోగిగా ఆయన సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగి అయివుండి భాద్యతారహితంగా వ్యవహరించడం జరిగింది. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయనను తక్షణమే సస్పెండ్ చేస్తూ టీటీడీ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.

# శ్రీవారి భక్తులకు త్వరలో పుస్తక ప్రసాదం..

- మత మార్పిడులు అరికట్టేందుకు టీటీడీ సరికొత్త వ్యూహం
- దళిత వాడల్లో విస్తృతంగా చేతి పుస్తకాల పంపిణీ
- వైకుంఠం కంపార్ట్మెంట్లలోనూ నిరంతరం భక్తులకు పుస్తకాల వితరణ
- టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు

**తిరుమల, జూలై 8(మనం న్యూస్):** దేశ వ్యాప్తంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వైభవాన్ని సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా చిన్న సైజులో చేతి పుస్తకాల రూపంలో ముద్రించి ప్రజలకు పంపిణీ చేయడం ద్వారా ధార్మిక ప్రచారాన్ని ముమ్మరం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని విస్తృతస్థాయిలో ప్రచారం చేయడంతో పాటు హిందూ మతం నుండి అన్య మతంలోకి జరుగుతున్న మత మార్పిడులను అరికట్టేందుకు సరికొత్త వ్యూహంతో హిందూ ధర్మ ప్రచారాన్ని సామాన్య ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు టీటీడీ సంకల్పించింది. ఈ క్రమంలో శ్రీ వెంకటేశ్వర వైభవం, విష్ణు సహస్రనామం, వెంకటేశ్వర సుప్రభాతం, భజగోవిందం, లలితా సహస్రనామం, శివ స్తోత్రం, భగవద్గీత, మహనీయుల చరిత్ర, తదితర హిందూ దేవుళ్లకు సంబంధించిన పురాణాలు తదితర అంశాలతో సంబంధించిన ధార్మిక పుస్తకాలను ముద్రించి వాటిని దేశ వ్యాప్తంగా రాష్ట్రంలో దళితవాడల్లో ఉచితంగా అందరికీ పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు వెల్లడించారు. టీటీడీకి చెందిన హిందూ ధర్మ ప్రచార పరిషత్ విభాగం ద్వారా ఈ ధార్మిక చేతి పుస్తకాలను చిన్న సైజులో భక్తులకు సౌకర్యవంతంగా ముద్రించి దేశ వ్యాప్తంగా పంపిణీ చేయడం కాకుండా తిరుమల తిరుపతిలలో కూడా భక్తులకు శ్రీవారి పుస్తక ప్రసాదంగా అందజేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలో శ్రీవారికి దర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లలో వేచి ఉండే భక్తులకు ఇలాంటి ధార్మిక చేతి పుస్తకాలను అందజేయడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, వాటిని పూర్తిగా అధ్యయనం చేసి భక్తుల్లో ఆధ్యాత్మికత పెంచేందుకు దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కోట్లాది చేతి పుస్తకాలను ముద్రించేందుకు అయ్యే ఖర్చును భరించేందుకు అనేకమంది దాతలు ముందుకు వచ్చారని వారి సహకారంతో ఈ ధార్మిక చేతి పుస్తకాలను ముద్రించి ధర్మ ప్రచార పరిషత్ ద్వారా అన్ని ప్రాంతాలకు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీ.ఆర్ నాయుడు వివరించారు.





# టెక్నాలజీ సాయంతో సకాలంలో శ్రీవారి దర్శనానికి చర్యలు

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారం తీసుకోవాలి
- టీటీడీ ఈవో జె.శ్యామలరావు



**తిరుపతి, జూలై 8(మనం న్యూస్):** కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఆధునిక టెక్నాలజీ సాయంతో నిర్దేశించిన సమయానికి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు టిటిడి ఈవో జె. శ్యామల రావు సూచించారు. టిటిడి కార్యనిర్వాహనాధికారి సమావేశ మందిరంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మంగళవారం టిసిఎస్, ఏఐ ప్రతినిధులు, టిటిడి ఐటీ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీవారి దర్శనానికి సర్వదర్శనం, సమయ నిర్దేశిత సర్వదర్శనం (ఎస్.ఎస్.డి), ప్రత్యేక ప్రవేశ దర్శనం (ఎస్.ఈ.డి), దివ్యదర్శనం తదితర మార్గాల ద్వారా తిరుమలకు భక్తులు వస్తుంటారని, సదరు భక్తులకు ఆధునిక సాంకేతికత, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తదితర అడ్వాన్స్ టెక్నాలజీ సాయంతో సకాలంలో దర్శనం చేయించడంపై తగు చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. భక్తులు శ్రీవారి దర్శనానికి క్యూలైన్లలో చేరినప్పటి నుండి దర్శనం అయ్యే వరకు టెక్నాలజీని ఉపయోగించి శ్రీవారి దర్శనం సులభతరం చేయించే అంశానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై నిర్దిష్ట నిర్ణయానికి వచ్చేందుకు టిసిఎస్ ప్రతినిధులు, ఏఐ ప్రతినిధులు టిటిడి ఐటీ విభాగం ప్రతినిధులు సమిష్టిగా తరచూ సమావేశాలు నిర్వహించి ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని కోరారు.టిటిడిలో ఇప్పటి వరకు టిటిడి సిబ్బందితో భక్తులను ధృవీకరించడం జరుగుతోందని, సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న మార్పులకు అనుగుణంగా క్యూఆర్ కోడ్, ముఖ గుర్తింపు పద్దతి ద్వారా భక్తులను ధృవీకరించి మరింత సమయాన్ని ఆదా చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఈవో కోరారు. అదే విధంగా శ్రీవారి దర్శనానికి భక్తులకు కేటాయించిన సమయానికి రాకపోవడం మూలంగా మరింత ఆలస్యం అవుతోందని, భక్తులను నిర్దేశించిన సమయానికి వారికి కేచాయించిన ప్రాంతానికి వచ్చేలా భక్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా మరింత సమయం ఆదా కావడమే కాక, భక్తులకు సంతృప్తికరమైన శ్రీవారి దర్శనం చేయించవచ్చని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ఉపయోగించాలని ఆయన అన్నారు. అంతకుముందు, భక్తులు క్యూలైన్లలో ప్రవేశించినప్పటి నుండి కంపార్మెంట్ల లో ఎంత సేపు ఉంటున్నారు, క్యూలైన్లలో భక్తులు చేరినప్పటి నుండి శ్రీవారి దర్శనానికి ఎంత సమయం అవుతోంది, అనంతరం ఆలయం నుండి వెలుపలికి రావడానికి ఎంత సమయం పడుతోంది, సమయ నిర్దేశిత సర్వదర్శనం (ఎస్.ఎస్.డి), ప్రత్యేక ప్రవేశ దర్శనం (ఎస్.ఈ.డి), దివ్యదర్శనం, ఆర్జిత సేవలకు భక్తులు దర్శనం కోసం వేచియున్న సమయాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిసిఎస్ ప్రతినిధులు వివరించారు. ఈ సమావేశం లో టీటీడీ ఐటీ విభాగం జీఎం శేషా రెడ్డి, ఏజీఎం వేంకటేశ్వర చౌదరి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం!

ఒకరిని వేరొకరు
కొట్టడమే తప్పనుకుంటే
బట్టలిప్పి కొడతాననడం
అప్రజాస్వామికమే కాదు
నిరంకుశం కూడా!
రాజ్యాంగం మీద
ప్రమాణం చేసిన చేతులు
సిగ్గుతో నేలచూపులు చూస్తుంటాయి
లోపల బయట
అన్ పార్లమెంట్ మాటలు వినీ వినీ
అసెంబ్లీ పార్లమెంటు చెవులు మూసుకుంటవి!
వాగ్దానాలు మేనిఫెస్టోలు
గెలిచే దాకా అతి పవిత్రం
ఆ తర్వాత....
అవి దుమ్ము కొట్టుకుపోయి
ముఖం చాటేస్తుంటాయి!
అధికారం డబ్బు ఏకమై
ఒకచోట చేతులు కలిపాక
ప్రజాపాలన అభాసు పాలై
బిక్కు బిక్కు మంటుంటది
సుదీర్ఘ ప్రజాస్వామ్యాన్ని
చవిచూచిన ఈ భారతదేశం
లోపలి సంక్షోభాల్ని ఎన్నడూ
బయటి ప్రపంచానికి తెలియనివ్వదు!
భ్రమ పూరిత ప్రజాస్వామ్యంలో
ఇప్పుడు హక్కులు బాధ్యతలు
బాగా కలిసిపోయిన పాలూ నీళ్ళే!!

**- కోట్ల వెంకటేశ్వర రెడ్డి**
**9440233261**

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**– ఎడిటర్**

## సాకులు వద్దు సంకల్పమే ముద్దు

మనిషిని జీవిత
కోరికలు
తీర్చుకోవడానికి
ప్రయత్నిస్తాడుత
ఇతరులకంటే
మెరుగైన జీవితాన్ని
కోరుకుంటారు
జీవితంలో మారాలని .
మార్చుకోవాలని
ఉన్నత స్థాయిలో
ఉండాలని
కోరుకుంటాడు

బలమైన కోరికలు
ఉన్న వారికి  అందుకు
అవసరమైన
మార్గాలు తప్పక
దొరుకుతాయి
సంకల్పంతో పాటు
తపన లేని వారికి
సాకులు మాత్రమే
దొరుకుతాయి
నెగెటివ్ ఆలోచనలతో
ప్రగతిని అడ్డుకుంటారు

చెల్లని రూపాయికి
గీత లెక్కువ
చాతగానోనికి
మాటలెక్కువ
సాకులు వద్దు
సంకల్పంతో
సక్సెస్ పర్వంతో
సాగిపో

వంకర మాటలు
కట్టిపెట్టు
గట్టిమేలు తలపెట్టు
సమాజహితమే
నీ అభిమతమైతే
చరిత్ర నిర్మాతమౌతావు

వాయిదా తత్వంతో
వృద్ధి అభివృద్ధి
మందగిస్తుంది
వ్యక్తిత్వ వికాసం
కోసం ఎన్ని పుస్తకాలు
చదివినా మహనీయుల
జీవిత గాథలు విన్నా
సాకులు చెప్పే వారికి
ఎలాంటి ఉపయోగ
ఉండదు
సాకులు వెతకద్దు
లక్ష్యసాధనలో
ప్రతికూల పరిస్థితులు
ఎదురైనా సడలని
విశ్వాసంతో
వైఫల్యాలు
పలకరించిన
చేతులు ఎత్తేయకుండా
సడలని మనో ధైర్యంతో
ముందుకు వెళ్ళే వాడే
నిజమైన
పోరటయోధుడు
సంకల్పం చురుకైన
కార్యాచరణే  ప్రగతికి
దిక్సూచి కావాలి

**-నేదునూరి కనకయ్య**
**9440245771**

# నవ చరిత్రను సృష్టించనున్న దళపతి





తమిళనాడు రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ తమిళ నటుడు 'దళపతి' విజయ్ 'తమిళ నాడు విజయ పక్షం' అనే అర్థంలో 'తమిళగ వెట్రి కళగం' ( టి.వి.కె ) పేరుతో నూతన రాజకీయ పార్టీని స్థాపించి సరికొత్త సంచలనాన్ని సృష్టించి ఇటీవల ముఖ్య మంత్రి అభ్యర్థిగా ప్రకటించబడడం శుభపరిణామం. 'అవినీతిని అంతం చేసి ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా తాను పార్టీని స్థాపించానని, ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని అంతిమంగా ప్రజానీకం అభ్యున్నతి కోసమే తన పోరాటం ఉంటుంది' అని ఆయన స్పష్టం చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కాల గమనంలో ఎం.జి. రామచంద్రన్, జయలలిత, శివాజీ గణేశన్, విజయకాంత్ మరియు కమల్ హాసన్ మొదలైన నటులు తమిళనాడు రాజకీయాలలో ప్రముఖ పాత్రని పోషిం చారు. నేడు అదే సినిమా రంగంలో రజనీకాంత్ తర్వాత అత్యంత ప్రేక్షకారాధన ఉన్న దళపతి విజయ్ ప్రజా సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ రాజకీయాలే లక్ష్యంగా ఉద్యుక్తులు కావడం నిజంగా హర్షణీయం.

దళపతి విజయ్ నేతృత్వంలో 'విజయ్ మక్కల్ ఇయక్కం' అనే సంస్థ అనేక సంవత్సరాలుగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్ననూ లాభాపేక్ష లేని ఆ సంస్థ ద్వారా సువిశాల రాజకీయ మార్పులు సాధ్యం కాని తరుణంలో 'రాజకీయ అధి కారం సాధనే లక్ష్యం'గా తమిళగ వెట్రి కళగం పార్టీ ఆవిర్భవించడం శుభ పరిణామం. గతంలో కేవలం పార్టీ పేరుని ఆయన ప్రకటించగానే ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం తద్వారా ప్రజలకు ఆయనపై ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. 2024 ఫిబ్రవరిలో టి.వి.కె పార్టీ ఆవిర్భవించిననూ అప్పటి లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ఆ పార్టీ దూరంగా ఉన్న విషయం అందరికి విదితమే. 2026లో జరగ బోయే తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ముందుకు పయ నించే విధంగా నిర్దిష్ట విధివిధానాలను అనుసరించనుండడాన్ని విజయ్ వ్యూహాత్మక దూరదృష్టికి నిదర్శనంగా పేర్కొనవచ్చు.

తమ పార్టీ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని గతంలోనే స్పష్టం చేసిన విజయ్ దానికే కట్టుబడి ఆ దిశగానే ముందుకు సాగుతుండటం గమనార్హం. 'బి.జె.పి పార్టీతో చేతులు కలపడానికి మా పార్టీ డి.ఎం.కె మరియు అన్నా డి.ఎం.కె పార్టీల మాదిరిగా ఎంతమాత్రం కానేకాదు. బి.జె.పి విభజన రాజకీయాలు చేస్తుంది. బి.జె.పి విషపూరిత రాజకీయాలు తమిళనాడులో చెల్లవు. కేంద్రంలో ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాల మూలంగా తమిళనాడులో అధికారంలోకి రాలేదు. అలాగే తమిళనాడులో అరాచక పాలన సాగిస్తున్న డి.ఎం.కె కూటమితో ఎట్టి పరిస్థితులలోనూ చేతులు కలపబోము. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బి.జె.పి మరియు డి.ఎం.కె పార్టీలతో మాకు ఎలాంటి పొత్తు ఉండబోదు. ఆ రెండు పార్టీలు మాకు ప్రధాన సైద్ధాంతిక శత్రువులు' అని విజయ్ వ్యాఖ్యానించడాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా గమనించవచ్చు.

రాజకీయం అనేది ఒక వృత్తి కాదు. ఒక 'పవిత్రమైన ప్రజా సేవ' అని స్పష్టంగా చెప్పవచ్చు. పరిపాలన యంత్రాంగం క్షీణించి అవినీతి, పాలనాపరమైన అవకతవకలతో కూడిన కలుషితమైన రాజకీయాలు ప్రజలను కుల, మతాల ప్రాతిపదికన విభజించే విభజన సంస్కృతి పాదుకొని ఉన్న నేటి స్వార్థపర రాజకీయాలను దళపతి విజయ్ తీవ్రంగా నిరసించడాన్ని స్పష్టంగా గమనించవచ్చు. ఈ రకంగా సమైక్యతను విధ్వంసం చేస్తూ విభజన రాజకీయాలు ఆధిపత్యాన్ని చెలాయించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించడాన్ని బాహాటంగానే గమనించవచ్చు. 'నిస్వార్థ, పారదర్శక, దూరదృష్టి గల, అవినీతి రహిత, కుల, మత విభేదాలు లేని సమర్థ పాలన యంత్రాంగానికి మార్గం సుగమం చేసే రాజకీయ ఉద్యమం కోసం తమిళులు ఆకాంక్షిస్తున్నారు. తమిళనాడు ప్రజలు మార్పును ప్రజలు ఆకాంక్షిస్తున్న రాజకీయ మార్పునకు మార్గాన్ని సుగమం చేయడం మా లక్షం' అని దళపతి విజయ్ పేర్కొనడం విశిష్ట ప్రాధాన్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తుంది. ప్రజా ఉద్యమం మాత్రమే రాజకీయ మార్పు తేగలదని, అది తమిళ నాడు హక్కులను కాపాడగలదని ఆయన స్పష్టం చేయడం గమనార్హం. 'చాలా మంది రాజకీయ నేతలు ఆయా పదవులలో ఉండి సినిమాలలో మాదిరిగా నటించారు తప్ప ప్రజల సంక్షేమం కోసం పెద్దగా పని చేసినది ఏమి లేదు. రాజకీయాలు అంటే సినిమాలు కాదు. ప్రజల జీవితాలతో నడిచే బాధ్యతాయుతమైన ప్రయాణం. నాకు రాజకీయ అనుభవం లేకపోయిననూ భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు' అని ఆయన పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఏది ఏమైననూ 'దళపతి విజయ్ మిగతా సినీ నటులకు భిన్నంగా తాను నిర్దేశించుకున్న విధివిధానాలను ఆచరణ రూపంలో ముందుకు తీసుకువెళ్లి తమిళనాడు రాష్ట్ర రాజకీయాలలో నవచరిత్రను సృష్టించనున్నాడు' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

**- జె.జె.సి.పి. బాబూరావు**
**94933 19690**

# కాలుష్యంతో అమ్మ పోరాటం?





'గర్భిణులకు పౌష్టికాహారం అందని ద్రాక్షే..!' ఆధునిక టెక్నాలజీ ద్వారా శీఘ్ర ప్రగతి అంటూ పరుగులోవైపు, మరోవైపు అంతర్జాతీయ ఆధిపత్యం కోసం మానవ వినాశకర అణుబాంబులతో యుద్ధాలకు పాల్పడుతున్నారు. ఈ విపరీత ధోరణి తో మానవుడు సృష్టించలేని సహజ సంపదలని కలుషితం (ధ్వంసం) చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు గర్భిణులపై తీవ్ర దుష్ప్రభావాలు చూపే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు.గత ఐదేళ్లలో భూ ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయిలో పెరుగు దల చోటుచేసుకుంటున్నట్లు 'క్లైమెట్ సెంట్రల్' తాజా అధ్యయనంలో వెల్లడైంది. దీనివల్ల మాతాశిశు ఆరోగ్యానికి సమస్యలుఎదురవుతాయని సంస్థ స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 90 శాతం దేశాల్లోని 63 శాతం నగరాల్లో పరిస్థితులు ప్రమాద కరంగా ఉన్నాయి. భారత్ లోనూ ఈ వాతావరణం ఉందని 'క్లైమెట్ సెంట్రల్ ' తన అధ్యయన పత్రంలో హెచ్చరించారు. గత ఐదేళ్లలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అనూహ్యంగా పెరుగుతుంది. మనదేశంలో ఏప్రిల్ మే నెలలో 37-45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటాయి. కొన్ని సార్లు 49 డిగ్రీల వరకు కూడా నమోదు అవుతాయి. సగటున 30 రోజులు ఈ తరహా ఎండలు ఉంటాయి. తాజా అధ్యయనంలో 37 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు ఎండా కాలంలోనే కాకుండా ఇతర సీజన్లోనూ ఉన్నట్లు గుర్తించారు. 2020-24 వరకు ఐదేళ్లపాటు 247 దేశాలలో, 940 నగరాల్లో ఈ సంస్థ రోజువారి ఉష్ణోగ్రతలను విశ్లేషిం చింది. 2020 కి ఐదేళ్ల ముందు వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల నమోదు, గర్భిణుల ఆరోగ్యం ,ముందస్తు జననాలు తదితర అంశాలను కూడా పరిశీలించింది. వాతావరణంలోని మార్పుల వల్ల గర్భిణులకు ముప్పు దాదాపు రెట్టింపు అయినట్లు పరిశోధనలో గుర్తించారు. ఇలా క్రమంగా భూ వాతావరణం వేడెక్కు తోంది. ఏడాది పొడవునా ఉక్కపోత వాతావరణం ఉంటుంది. మరో వైపు అకాల వర్షాలు ఎక్కువయ్యాయి.

చలికాలంలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాతా వరణంలో ఇంతలా మార్పులకు ప్రధాన కారణం. 'పొల్యూషన్, పెస్టిసైడ్స్, ప్లాస్టిక్స్'(పీపీపీ)గా నిర్ధారించారు. వాహనాలు, పరిశ్రమల ద్వారా వెలువడుతున్న హానికర ఉద్గారాలు భూతాపాన్ని పెంచేసు న్నాయి.భూమి,వాయు, జల కాలుష్యాలు, అడ్డగోలుగా అడవుల నరికేయడం,లాంటి మానవ చర్యల వల్ల భూతాపం పెరుగు తుంది. దీంతో అనేక దుష్ప్రభావాలు ఇప్పటికీ ఎదురవుతు న్నాయి.తాజా అధ్యనంలో అధిక ఉష్ణోగ్రతలు గర్భిణులకు ఎలా అపాయంగా మారుతాయో వివరించింది. ఈ తరహాలో మొదటి విశ్లేషణ ఇదేనని 'క్లైమెట్ సెంట్రల్' పేర్కొంది..

**కీలక ఫలితాలు**

247 దేశాల్లో విశ్లేషణ జరపగా.. 222 దేశాల్లో గత ఐదేళ్లలో వాతా వ ర ణ ం లో ప్రమాదకరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. గర్భిణులకు ఇబ్బంది పెట్టే హెచ్చు ఉష్ణోగ్రతల రోజులు దాదాపు రెట్టింపు అయ్యాయి.78 దేశాల్లో 2020 నుంచి 2024 సంవత్సరాల్లో గర్భిణులకు ముప్పును పెంచే ఉష్ణోగ్రతలు నమోదయ్యే రోజుల సంఖ్య దాదాపు 30 అదనంగా పెరగడం ఆందోళన కలిగించే అంశం. బొగ్గు, చమురు, గ్యాస్ తదితర శిలాజ ఇంధనాలను అధికంగా వినియోగించడం ద్వారా ఏర్పడిన వాతావరణ కాలుష్యం.. గర్భిణులపై ప్రమాదకర ప్రభావాన్ని చూపుతోంది. మన దేశంలోనూ అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వారిపై తీవ్రంగానే ఉంది. పనాజీ(గోవా)లో 39 రోజులు, తిరువనంతపురంలో 36,సిక్కింలో 32,ముంబాయిలో26 చెన్నై, బెంగళూరు పూణే నగరాల్లో అదనంగా7 రోజులు గర్భిణులు అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇవన్నీ కూడా గత పది ఏళ్లలోనే చోటు చేసుకున్నాయి.

**ముప్పును తగ్గించడం ఎలా..?**

అడవులను ఇష్టానుసారంగా నరికి వేయకుండా, సంరక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామాలు, పట్టణాల్లోనూ చిన్నపాటి వనాలను పెంచాలి. కర్బన ఉద్గారాలను తగ్గించాలి.. గాలి, నీటి కాలుష్యం అరికట్టాలి. కాలుష్య రహిత పరిశ్రమలను, వాహనాలను ప్రోత్సహించాలి.

ఇంతగా పొల్యూషన్ పెరుగుతున్న పరిస్థితిలో గర్భిణీ దశ నుంచి ప్రసవం వరకూ.. సాధారణం కంటే ఒక్క డిగ్రీ ఎక్కువ ఉష్ణోగ్రత నమో దైన ఆ ప్రభావం మనపై ఖచ్చితంగా పడుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గర్భిణులపై అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా దుష్ప్రభావం ఉంటుంది. గర్భిణిగా ఉన్నప్పుడే కాదు, ప్రసవం తర్వాత కూడా డిప్రెషన్, కండరాలు పట్టేయడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ ప్రభావం కడుపులో పెరుగుతున్న శిశువుపై కూడా ఉంటుంది. ముందస్తు జననాలకు కారణం అవుతుంది. వాయు కాలుష్యంలోని కార్బన్ డైయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్,సల్ఫర్ డయాక్సైడ్ తదితర ప్రమాద కరమైన వాయువులే కాకుండా.. 10మైక్రో మీటర్ కంటే తక్కువ పరిమాణం ఉన్న ధూళికణాలు వంటివి కూడా గర్భిణులకు సమస్యలు కలగజేస్తాయి.అధిక రక్తపోటు, మధుమేహం ఆసుపత్రుల్లో చేరాల్సి రావడం. తొలి మూడు నెలల్లోనే గర్భస్రావం,తల్లికి తీవ్ర అనారోగ్యం, తల్లి మరణం మృత శిశువు జననం, ముందస్తు జననం తక్కువ బరువుతో, అవయవ లోపాలతో పుట్టడం వంటి సమస్యలు ఎదురవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఇదే కాకుండా 'ముల్లే నక్కపై తాటి పండు పడ్డట్టు' మరోవైపు గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు. అప్పుడే మన భావి భారతం ఆరోగ్యంగా ఎదుగుతుంది. ఇది ఎవరు కాదనలేని వాస్తవం. కానీ మన దేశంలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం.దేశంలో 15 నుంచి 49 ఏళ్ల లోపు గర్భిణుల్లో సగానికన్నా ఎక్కువమంది రక్తహీనతతో బాధపడుతున్నారని అనేక గణాంకాలు చెబుతున్నాయి.ఐదో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019-21) ప్రకారం మన దేశంలో గర్భం ధరించిన మహిళల స్థితిపై పై విధంగా ఉందని చెప్పింది.

అలాగే మన తెలుగు రాష్ట్రాల్లో కూడా రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. తెలంగాణ మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని చెప్పారు.15 నుంచి 45 ఏళ్ల గల మహిళలు రాష్ట్రంలో 57.6శాతం ఉండగా,వీరిలో అత్యధిక శాతం పౌష్టికాహార లోపం, రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపింది. గర్భిణీ దశలో పోషకాహార లోపం వల్ల తల్లి బిడ్డలపై దుష్ప్రభావం చూపుతోందని ఎన్నో నివేదికలు చెబుతున్నాయి. పైన చెప్పినట్లు నేడు మారుతున్న వాతావరణ పరిస్థితులు కారణంగా గర్భిణుల ఆరోగ్యం మరింత అద్వాన్నంగా తయారవుతోంది.మానవ జాతి సృష్టికర్తలైన గర్భిణీ స్త్రీల ఆరోగ్యం బాగుంటేనే భావి తరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. కావున పాలకులు సమస్యల మూలాల్లోకి వెళ్లి పరిష్కారం కోసం తక్షణం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఆరోగ్య భారతం నిర్మిత మవుతుంది. పై సమస్యల తీవ్రత దృష్ట్యా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ పరిణామాలను నిర్లక్ష్యం చేస్తే, నేటి పాలకులు రేపటి తరం దృష్టిలో దోషులవుతారు.

**-మేకిరి దామోదర్**
**9573666650**

## ప్రైవేట్ టీచర్లకు రక్షణ కల్పించాలి

ప్రైవేట్ ఉపాధ్యాయుల జీవితాలు అమనవీయం. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15,360 ప్రైవేట్ పాఠశాలలు, అందులో 1,40, 000 విద్యార్థులు, 41,360 మంది ఉపాధ్యాయులు ఉన్నారని ఒక అంచనా.ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, తక్కువజీతాలతో బాధపడుతున్నారు. వీరికి ఉద్యోగ భద్రత కరువు. వారు తీవ్ర మైన పనిభారం,వేగంగా మారుతున్న సాంకేతి కతకు అనుగుణంగా ఒత్తిడిని కూడా ఎదుర్కొం టున్నారు. ప్రైవేట్ పాఠశాలలో కఠినమైన విద్యా ప్రమాణాలను విద్యార్థుల మార్కులు సాధించ డానికి ఉపాధ్యాయులపై యాజమాన్యాలు ఒత్తిడి పెంచుతున్నాయు.

ఉపాధ్యాయులు తరగతుల్లో పాఠాలు చెప్పడమే కాకుండా పాఠశాలలు నిర్వహించే ఇతర కంప్యూటర్, ఫీజు వసూలు చేసే పనులు కూడ చేయవలసి వస్తుంది. పిల్లలు పరీక్ష ఫలితాల్లో మార్కులు తక్కువ వస్తే బలి పశువుగా మారేది ఉపాధ్యాయులే.ప్రభుత్వ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయుల కంటే ఎక్కువ విద్యార్హతలు ఉన్నను వారి కంటే తక్కువ వేతనం పొందుతూ ఉన్నారు.కాంట్రాక్ట్ ఆధారిత ఉద్యోగాల వలన వారికి ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా ఉంది..పి.ఎఫ్, గ్రాట్యుటీ, వైద్య భీమా లాంటి సౌకర్యాలు లేకుండా ఎటువంటి సామాజిక, ఆర్థిక, ఆరోగ్య భద్రత లేకుండా జీవిస్తున్నారు. అధిక గంటలు ఏకబిగిన తరగతుల్లో భోదించడం వలన గొంతు ఇన్ఫెక్షన్లు, స్వర పేటిక దెబ్బ తినే ప్రమాదం ఉంది. ఎప్పుడో ఒక సారి కార్పొరేట్ పాఠశాల విద్యార్థి ఏదో కారణంతో మరణించగానే విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు చేసే ధర్నా, నిరసన ఒక రోజుకు పరిమితం.నిత్యం శ్రమ దోపిడీకి గురవుతున్న ఉపాధ్యాయులు పరిస్థితి ఏమిటి? ప్రైవేట్ ఉపాధ్యాయులు ఎటువంటి హక్కులు లేకుండా, అటు కార్మిక హక్కులు ఇటు ఉపాధ్యాయ హక్కులు లేకుండా విగత జీవులుగా జీవిస్తున్నారు. కానీ ప్రైవేట్ ఉపాధ్యాయుల మాటేమిటి? ఒకే వృత్తిలో పని చేసే వారి పట్ల వివక్షత ఉండరాదు. టీచర్స్ నుంచి శాసన మండలికి ఎన్నికైన సభ్యులు కూడా వీరి గురించి నోరు మెదపక పోవడం బాధాకరం. గిగ్ వర్కర్ల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేసినట్లుగా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా గిగ్ వర్కర్ల జాబితా లో చేర్చి వీరికి సామాజిక, ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పించే అవసరం ఎంతైనా ఉంది.

**- ఆళవందార్ వేణు మాధవ్**
**8686051752**

# కొత్తపుంతలు తొక్కుతున్న ప్రపంచ ఫ్యాషన్ టెక్నాలజీ



ప్రతి ఒక్కరు తమ ఫ్యాషన్ భావాలను వ్యక్తీ కరించడానికి ఒక ప్రత్యేక మార్గాన్ని ఎంచుకుంటా రు. ఒక్కొక్కరి వస్త్ర దారణ ఒక్కో విధంగా ఉంటుంది. కులాలు, మతాలు, జాతులు, దేశాలు, ప్రాంతా లను బట్టి ఫ్యాషన్స్ మారుతుంటాయి. ఒక్కో జాతికి ఒక రకమైన విలక్షణ వస్త్రధారణ పద్ధతులు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచం, పరిశ్రమ చాలా పెద్దది. ఫ్యాషన్ టెక్నాలజీ క్షణక్షణం మారుతోంది. తరాలు మారిన కొద్దీ ఫ్యాషన్లు కూడా మారు తున్నాయి, కొన్ని సందర్భాల్లో వెర్రి పోకడలు కూడా సంతరించుకుంటున్నాయి.

ప్రపంచ మాన వాళి దృష్టిని తమ ఫ్యాషన్ల వైపుకు మరల్చడానికి, ప్రత్యేక సౌందర్య భావాలను వ్యక్తం చేయడానికి, వారి వారి విభిన్న దుస్తులు లేదా ఉపకరణాలను ప్రదర్శించడానికి ఒక వేదికగా ప్రతి ఏట 09 జూలై రోజున అంతర్జాతీయ ఫ్యాషన్ దినోత్సవం (ఇంటర్నేషనల్ ఫ్యాషన్ డే) పాటించుట 2016 నుంచి ఆనవాయితీగా మారింది.

**ఫ్యాషన్ ప్రపంచం చాలా పెద్దది:**

ఫ్యాషన్ రంగం చాలా పెద్దది. నేడు ప్రపంచ ఫ్యాషన్ పరిశ్రమ/మార్కెట్ దాదాపు 1.84 ట్రిలియన్ డాలర్ల వ్యాపారంగా మారింది. ప్రపంచ మానవ జనాభా 8 బిలియన్లకు సాలీనా దాదాపు 100 బిలియన్ల వరకు దుస్తులు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రతి ఒక్కరికి సగటున ఒక ఏడాదికి 12 - 14 దుస్తులు కొనుగోలు చేస్తున్నారు. వస్త్ర ఉత్పత్తిలో అతి పెద్ద దేశంగా చైనా తొలి స్థానాన్ని ఆక్రమించింది. ఫ్యాషన్ పరిశ్రమ ద్వారా సృజన, ఆవిష్కరణ, సంస్కృతి, వేషదారణ, పలు రకాలు దుస్తులు, కేశాలంకరణ, అలంకరణ, ఆభరణాలు లాంటి పలు అంశాలు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచంలో వ్యక్తులు, డిజైనర్లు, క్రియేటర్స్, మోడల్స్, ఇన్నొవేటర్స్, ట్రెండ్స్, ఇన్ఫ్లుయెన్సర్స్ ద్వారా పలు రకాల ఫ్యాషన్స్ పుట్టుకొస్తున్నాయి, మార్కెట్ను ముంచేస్తున్నాయి. నిన్నటి ఫ్యాషన్ నేడు పాత బడిపోయి, నేటి ఫ్యాషన్స్ కోకొల్లలుగా పుట్టు కొస్తున్నాయి. ఫ్యాషన్ అంటే దుస్తులు మాత్రమే కాదని, ఇది ఒక హద్దులు లేని వింత ప్రపంచమని అర్థం అవుతున్నది. ఫ్యాషన్ రంగం అంటేనే సృజన శీలత, ఆవిష్కరణ, సంస్కృతికి వైవిధ్యం, ప్రత్యేక గుర్తింపు లాంటి అంశాలకు పుట్టిళ్లు. సామాజిక మార్పులు, కళలకు అపూర్వ వేదికగా అంతరాజతీయ ఫ్యాషన్ దినం ఉపయోగ పడుతున్నది.



**ఫ్యాషన్ టెక్నాలజీ - ఫ్యాషన్ డిజైనర్స్:**

ఫ్యాషన్ డిజైన్ అంటే దుస్తులు, కొన్ని వస్తువులను అందంగా, వినూత్నంగా తీర్చి దిద్దే కళ అని తెలుసుకోవాలి. దీనిలో అవలంభించే పద్దతుల సమాహారాన్ని ఫ్యాషన్ టెక్నాలజీ అని పిలుస్తాం. మానవ అభిరుచులను బట్టి దుస్తులు, అలంకార వస్తువులను తయారు చేసే నిపుణులను ఫ్యాషన్ డిజైనర్స్ అంటాం. దుస్తులు, ఉపకరణాల రూపకల్పన, ఉత్పత్తిలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడాన్ని ఫ్యాషన్ టెక్నాలజీగా పిలుస్తున్నాం. ఫ్యాషన్ టెక్నాలజీలో ఫ్యాషన్ డిజైన్స్, వస్త్ర సాంకేతికత, ఫ్యాషన్ ఉత్పత్తులు, ఫ్యాషన్ మార్కెట్, రిటైల్ లాంటి పలు రంగాలు ఉంటాయి. నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్-సహాయ ఉత్పత్తి/ డిజైన్స్, 3డి ప్రింటింగ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి పరిజ్ఞానాలు వాడబడుతున్నాయి. ఇవి ఫ్యాషన్ ప్రపంచ పరిశ్రమను మరింత సమర్థవంతంగా, సుస్థిరంగా, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, ఆకర్షణీయంగా మార్చడంలో సహాయ పడుతున్నది.

**అంతర్జాత ఫ్యాషన్ దినోత్సవ వేడుకలు:**

ఆధునిక పౌర సమాజ అభిరుచులకు అద్దం పడుతున్నది నేటి ఫ్యాషన్ పరిశ్రమ. మారుతున్న కాలంతో పాటు ఫ్యాషన్లు కూడా అత్యంత వేగంగా మారుతున్నాయి. అంతర్జాతీయ ఫ్యాషన్ దినం వేదికగా ప్రదర్శనలు, పోటీలు, సామాజిక మాద్యమ అవగాహనలు, నూతన బ్రాండ్ల ప్రదర్శనలు, డిస్కౌంట్స్, స్థానిక బ్రాండ్ల ప్రోత్సాహం, కొత్త బ్రాండ్ల ప్రారంభం, ఫ్యాషన్ టెక్నాలజీ సృజనకారుల గుర్తింపు లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. మానవ జాతి పుట్టుక నుంచి నేటి వరకు ఫ్యాషన్ రంగం కొత్తపుంతలు తొక్కుతూనే ఉన్నది. ఇదో వింత, విచిత్ర ప్రపంచం. పౌర సమాజంతో విడదీయరాని సంబంధం కలిగిన ఫ్యాషన్ ప్రపంచం నిన్నటి, నేటి, రేపటి తరాలకు తగిన విధంగా తమ ఉత్పత్తులను విడుదల చేస్తూనే ఉన్నాయి. ఫ్యాషన్ టెక్నాలజీ పెరగడం శుభ సూచకమే అయినప్పటికీ ఫ్యాషన్లు వెర్రితలలు వేయకూడదు, మన సాంస్కృతిక మూలాలను మరిచి పోకూడదు. మన ప్రాంత వాతావరణాన్ని, అవసరాలను, సందర్భాలను బట్టి మన వేషధారణ ఉండాలి. ఫ్యాషన్ పేరుతో అసహ్యకర రూపును పొందరాదని గమనించాలి.

**(9 జూలై అంతర్జాత ఫ్యాషన్ దినోత్సవం)**

**- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**



## వైఎస్సార్ జయంతిన వట్టెం రక్తదానం

**జగ్గయ్యపేట, జూలై 8(మనం న్యూస్):** దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు యువనేత వట్టెం మనోహర్ నాయుడు పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు సీనియర్ నాయకులు అయోధ్య రామిరెడ్డి , సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనమండలి సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయ ఇన్చార్జ్ లేళ్ళ అప్పి రెడ్డి, తదితర నేతలు మనోహర్ని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ నెడ్ కాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పాలకవర్గ సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మరో రెండు డాగ్ రూమ్‌లకు భూమి పూజ

**విజయవాడ సెంట్రల్, జూలై 8(మనం న్యూస్):** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రముఖులు, వి.వి.ఐ.పి.లు, ముఖ్య వ్యక్తులు పర్యటనల సమయంలో వారి భద్రత విషయంలో, వివిధ బందోబస్తులలో, నార్కోటిక్స్, నేర పరిశోధ నలలో, ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సం ఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యలలో బాగంగా పేలుడు పదార్థాలను గుర్తించేందుకు తనిఖీలను నిర్వహించేందుకు శిక్షణ ఇచ్చిన పోలీసు జాగిలాలను ఉపయోగించడం జరుగుతుంది. ఈ నేపధ్యంలో సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్ సమీపంలోని పోలీసు జాగిలాల రూముల వద్ద ఆగస్టు నెలలో శిక్షణ పూర్తి చేసుకుని వస్తున్న రెండు పోలీసు జాగిలాల కోసం అధనంగా మరో రెండు రూములను నిర్మించడానికి మంగళవారం



నాడు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు ఐ.పి.ఎస్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు, అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్, డి.సి.పి. ఉదయ రాణి ఐ.పి.ఎస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ఆర్టీసీ బోర్డు భేటీ..

- విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఆర్టీసీ సేవలపై సమీక్ష సమావేశం

**విజయవాడ పశ్చిమ, జూలై 8(మనం న్యూస్):** ఆర్టీసీ సేవల విస్తరణ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడం, ఉద్యోగుల సంక్షేమం, ఆదాయ మార్గాల పెంపు తదితర అంశాలపై మంగళవారం విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ రావు అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు ఐపిఎస్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, జోనల్ చైర్మన్లు రెడ్డి అప్పల నాయుడు (విజయవాడ జోన్), సురేష్ రెడ్డి (నెల్లూరు జోన్), దొన్ను దొర (విజయనగరం జోన్), పూల నాగరాజు (కడప జోన్), ఆర్టీసీ డైరెక్టర్లు కాంతిలాల్ దండే ఐఎఎస్, జె. నివాస్ ఐఎఎస్ లతో పాటు పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీని ఆర్థికంగా, సమర్థవంతంగా మారుస్తూ, సామాన్య ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు. గత ప్రభుత్వంలో పాలక మండలి తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంలో తీసుకోవాల్సిన భవిష్యత్తు



కార్యక్రమాలపై బోర్డు సమావేశంలో చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వం వచ్చే నెల 15 వ తేదీ నుండి ప్రారంభించనున్న ఉచిత బస్సు పథకంపై చర్చలు జరిపామన్నారు. గత ఏడాది ఆర్టీసీ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బోర్డు ఏర్పాటై పది నెలలు గడుస్తున్నప్పటికి సమావేశం నిర్వహించక పోవడంపై ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గతంలో పలుమార్లు సమావేశాల నిర్వహణకు అధికారులు నిర్ణయించినప్పటికి, వివిధ కారణాలతో వాయిదా పడుతూ వస్తుంది. ఈ క్రమంలోనే తొలి సమావేశం మంగళవారం నిర్వహించామని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు. రాష్ట్రంలో ఇకపై విద్యుత్ బస్సులే నడపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే అంశాన్ని పలుమార్లు అధికారుల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటికిప్పుడు ఆర్టీసీ లో విద్యుత్ బస్సులు నడపడం సాధ్యం కాదనే అభిప్రాయం ఉద్యోగుల నుండి వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో విద్యుత్ బస్సుల నిర్వహణ బాధ్యతలు, బస్సుల్లో ఉద్యోగులు ఆర్టీసీ నుండి ఉండాలని డిమాండ్ నెలకొంది. ఉచిత విద్యుత్ బస్సు పథకం అమలుకు ఉద్యోగ నియామకాలు చేపడితేనే సాధ్యమవుతుం దన్నారు. దీని పైన బోర్డు సమావేశంలో చర్చించి ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నామని తెలిపారు. ఆర్టీసీ లో విద్యుత్ బస్సుల నిర్వహణకు చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటుకు ఆర్టీసీ స్థలాలను, మరోవైపు పీపీపీ విధానంలో ఆర్టీసీ స్థలాలను అభివృద్ధి చేయడం, బస్టాండ్ల అభివృద్ధి, బస్ స్టేషన్ ల నిర్వహణ వంటి పలు అంశాలపై ఈరోజు చర్చించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ పాలకమండలి తీసుకునే నిర్ణయాలను సమీక్షిం చారు. గత పాలక మండలి అద్దెబస్సుల వ్యవ హారంలో ఇష్టం వచ్చినట్లుగా నిర్ణయాలు తీసుకు న్నారు. అద్దె బస్సుల లీజు పరిమితులను నిబంధనలకు విరుద్ధంగా పెంచడంతో పాటు యజమానులకు లబ్ది చేకూరేలా తీసుకున్న నిర్ణయాలతో ఆర్టీసీకి నష్టం వాటిల్లిందన్నారు. సుమారు 200 బస్సుల యజమానులకు లబ్ది చేకూరిందనేది ప్రస్తుత పాలకమండలి అభిప్రాయంగా ఉందన్నారు. వీటిపైన సమీక్షించారు. వాస్తవాలను నిర్ధారించడంతో పాటు చర్చల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నారు అని తెలిపారు. ఆర్టీసీలోని వివిధ కేటగిరీలో ఉన్న 9 వేల పైచిలుకు ఖాళీలను భర్తీ చేసేలా పాలక మండలి ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నారు.. ఆర్టీసీ లో నిలిపేసిన కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు.. ఆర్టీసీ లో ఆర్టీసీ కార్మికులకు వచ్చే పెన్షన్ వల్ల బయట పెన్షన్ రావడం లేదు.. దీని మీద కూడా ప్రభుత్వానికి సిఫారసు చేశాము.. ఆర్టీసీ కీ కొత్త భవనాలు ఏర్పాటుకు బోర్డు ఆమోదం తెలిపింది. విజిలెన్స్ అనేది ఆర్టీసీ లో చాలా అవసరం.. ఇకనుండి 3 నెలలకు ఒకసారి ఈ సమీక్ష సమావేశాన్ని జోనల్ చైర్మన్ లు, బోర్డు డైరెక్టర్లతో నిర్వహిస్తాం.. భవిష్యత్తులో కార్గో ఆర్టీసీ లో కీలకం కానున్నాయి.. మళ్ళీ అక్టోబర్ 10 వ తేదీన సమావేశం ఏర్పాటు చేస్తాం. చైర్మన్, వైస్ చైర్మన్, జోనల్ చైర్మన్లతో పాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బృందం వినతి పత్రం అందజేసింది.. ఎస్.ఆర్, బీ.ఎస్, ఎస్.బీ.టి బకాయిల చెల్లింపు, జౌట్ సోర్సింగ్ ఉద్యోగుల భద్రత తదితర 22 సమస్యలపై వినతిపత్రం అందజేశారు.. , మీనా ముకేష్ కుమార్ ఐఎఎస్, జి.వి. రవివర్మ, ఎన్.సుధాకర్ రావు, టి.సూర్య కిరణ్, డా.దేవేంద్ర సింగ్, మీనా రామరాజు ఐఎఎస్, లక్ష్మీ నారాయణ మిశ్రా ఐఎఎస్, భాను ప్రతాప్ సింగ్ భదోరియా ఐఎఎస్, తదితరులు పాల్గొన్నారు.

## పామర్రులో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

**పామర్రు, జూలై 8(మనం న్యూస్):** మంగళవారం నాడు ఆరేపల్లి కళ్యాణ మండపంలో పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాథం, మాజీమంత్రి, కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని నాని, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, పెనమలూరు ఇన్చార్జి దేవ భక్తుని చక్రవర్తి, మచిలీపట్నం ఇంచార్జి పేర్ని కిట్టు, పెడన ఇన్చార్జి ఉప్పాల రాము, కష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక, ఐదు మండలాల



ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు కూడా టీడీపీ, కూటమి ప్రభుత్వ మోసాలను స్కాన్ చేసి ప్రజలకు ఎలా వివరించాలి? అనే అంశంపై కార్యకర్తలకు అవగాహన సదస్సు కల్పించారు.

## స్పెషల్ పార్టీ సిబ్బంది విధులపై ఎస్పీ దిశా నిర్దేశం

**మచిలీపట్నం జూలై 8(మనం న్యూస్):** జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియం త్రణ, సమాచార సేకరణలో కీలక పాత్ర పోషిస్తున్న స్పెషల్ పార్టీ సిబ్బందికి జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు, బ్రీఫింగ్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ స్పెషల్ పార్టీ సిబ్బంది తమ యొక్క విధుల పట్ల నిబద్ధత కలిగి సమయ పాలన, సమయస్ఫూర్తి కలిగి ఉండాలని ఏ సమయం అయినా ఎలాంటి పరిస్థితులలోనైనా విధుల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని తెలిపారు. విధులు నిర్వ ర్తించే సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా, సహనంతో వ్యవహరించాలని స్పష్టమైన సూచనలు చేశారు. బందోబస్తు నిర్వహించే సమయంలో అను మానాస్పద వ్యక్తులు తారసపడితే ఎప్పటికప్పుడు



పై అధికారులకు ఆ సమాచారాన్ని తెలియజేస్తూ ముందస్తు చర్యలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. వృత్తిపరమైన, వ్యక్తిగతమై న క్రమశిక్షణ పాటిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట పెం పొందించే విధంగా విధులు నిర్వర్తించాలి.

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**గంపలగూడెం, జూలై 8(మనం న్యూస్):** ప్రాథమిక పాఠశాలల నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ అయిన పాఠశాలలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. గతంలో పాఠశాలల అప్ గ్రేడేషన్ ప్రభుత్వం రసుము తీసుకునేది కానీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎలాంటి రుసుము తీసుకోకుండా ఉచితంగా అప్ గ్రేడేషన్ చేసిందని, విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.



తిరువూరు నియోజకవర్గం, గంపల గూడెం మండలంలోని వినగడపలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడషన్ అయిందన్నారు. ఈ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించిన 8, 9, 10 తరగతుల గదులను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఎపీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ పాఠశాలలో తన తండ్రి జ్ఞాపకార్థం మాజీ ఎంపిపి కోటగిరి శ్రీనివాసరావు నిర్మించిన కళావేదికను కూడా ప్రాంభించారు. ఈ సందర్బంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల అప్ గ్రేడెషన్ చేయటం వల్ల గ్రామీణ విద్యార్థులకు ఉన్నత పాఠశాల విద్య చేరువైందన్నారు. రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో విన్నూతన మార్పులకు శ్రీకారం చుట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. ఈ నెల పదవ తేదీ నుంచి మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం జరగనుందన్నారు.

ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వినగడప ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ గా అప్ గ్రేడ్ కావటం చాలా ఆనందంగా వుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.రవికిరణ్, నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఓపెన్ తైక్వాండో పోటీలకు సామినేనికి ఆహ్వానం

**విజయవాడ, జూలై 8(మనం న్యూస్):** విజయవాడ, కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేష న్ వారి ఆధ్వర్యంలో జులై 25-27 తేదీలలో నిర్వహించనున్న చెన్నుపాటి ఇండోర్ స్టేడియం నందు జరిగే 10వ నేషనల్ ఓపెన్ టెక్వండో పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభానుని కలిసి నిర్వహణ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం, ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సామినేని ఉదయ భాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి




కృష్ణా జిల్లా టెక్వండో అసోసియేషన్ సెక్రెటరీ లంకె శివ భాస్కరరావు, మెంబర్స్ తండు రత్నకాంత్, ఎస్. రంజిత్, ఆర్ జితేంద్ర, ప్రముఖ న్యాయవాది సామినేని రాము, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలపై ఆటో డ్రైవర్లకు అవగాహన



**విజయవాడ సెంట్రల్, జూలై 8(మనం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణిస్తే ఒక కుటుం బం రోడ్డున పడుతుందని విజయవాడ గవర్నర్‌పేట సీఐ అడపా నాగమురళి అన్నారు. సౌత్ ఏసిపి పావన్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై దుర్గారావు, మంగళవారం సిబ్బందితో కలిసి సీఐ అడపా నాగ మురళి లెనిన్ సెంటర్లోని ఆటో డ్రైవర్లకు, యూని యన్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనాలు నడిపే సమయంలో పాటించాల్సిన మెళకువలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## విజయవాడలో సుపరిపాలన - తొలి అడుగు

**విజయవాడ సెంట్రల్, జూలై 8(మనం న్యూస్):** మంగళవారం ఉదయంసెంట్రల్ నియోజకవర్గం లోని 29వ డివిజన్‌మధురానగర్ పప్పులమిల్లు సెంటర్ లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సుపరిపాలనలో - తొలి అడుగు' అవగాహన సదస్సు కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రజలకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలన గురించి ప్రజలకు పథకాలు అమలుపై ముద్రించిన కరపత్రాలను అందజేసి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు వారి సమస్యలపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా గారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో సెంట్రల్ నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ నియోజకవర్గంలో 2.80 లక్షల ఓట్లర్లను కలుస్తాం అని, వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. నియోజకవర్గంలో తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత నుండి నేటి వరకు రు. 240 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఈ ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, నిత్యం ప్రజలకు అవసరమైనటువంటి రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, కమ్యూనిటీ హాల్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలియజేశారు.

## గ్రామీణులకు సౌకర్యవంత పాలన అందించేందుకు కృషి

- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**గంపలగూడెం, జూలై 8(మనం న్యూస్):** పల్లె పండుగ వంటి కార్యక్రమాలు చేపట్టి గ్రామీణాభి వృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్రాభివృద్ధితో గ్రామీణాభివృద్ధిపై కూడా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. గంపలగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు 4.1 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ), ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరును వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మీడియాతో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి



రాష్ట్రం ప్రభుత్వ ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న పథకాలు గురించి ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో చదువకునే విద్యార్థులందరికీ ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు నగదు జమ చేయడంతో గ్రామాల్లో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని తెలిపారు.

# అన్నదాతలకు ఉద్యాన సిరుల పంట

- ఉపాధి హామీ పథకంలో ఉచితంగా పండ్ల తోటల పెంపకం.
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

**తిరువూరు, జూలై 8(మనం న్యూస్):** ఉపాధి హామీ పథకం ఆసరాతో ఉచితంగా పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టవచ్చని, ఉద్యాన పంటల సాగుతో రెండు మూడు రెట్లు అధిక ఆదాయం పొందొచ్చని, ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకో వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నదాతలకు సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం-జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గంపలగూడెం మండ లం, గోసవీడు గ్రామంలో ఉద్యాన పంటల పెంపకం మెగా గ్రౌండింగ్ మేళా జరిగింది. ఇమ్మడి నాగమణికి చెందిన 1.15 ఎకరాల భూమిలో



మామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 645.47 ఎకరాల్లో ఒకేరోజు గ్రౌండింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన అనే మహాయజ్ఞం జరుగుతోందని.. ఇందులో ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవో, గ్రామ సచివాలయ ఉద్యాన అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్ అసిస్టెంట్ తదితర క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కీలకభాగస్వాములై రైతులను ఉద్యాన పంటల సాగు దిశగా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో ఉచితంగా మొక్కలు పంపిణీతో పాటు నిర్వహణకూ ఆర్థిక సహాయం లభిస్తుందని, పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని రైతులకు క్షుణ్ణంగా వివరించి, ప్రోత్సహించాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పనకు కూడా ప్రత్యేక పథకాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా ఉపాధి హామీ కార్డులున్నవారు ఒకవైపు పథకం ద్వారా ఉపాధి పొందుతూనే మరోవైపు తమ భూమిలో ఉద్యాన పంటలను సాగుచేసుకొని మంచి ఆదాయం పొందాలని కలెక్టర్ సూచించారు. మామిడి, జామ, నిమ్మ, సపోట, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి, ఆయిల్పామ్, ఆపిల్ బేర్, మునగ, మల్లి, గులాబి తోటల పెంపకానికి సన్న-చిన్నకారు రైతులు (అయిదెకరాల లోపు) అర్హులని.. ఉదాహరణకు మామిడికి ఎకరానికి వివిధ రూపాల్లో రూ. 1 లక్షా 9 వేల 950 రూపాయలు సాయ మందుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. జామకు ఎకరానికి రూ. 1 లక్సా 46 వేల 971 రూపాయల మేర సాయమందుతుందని, ఎకరంలో 1,600 మల్లె మొక్కల పెంపకానికి దాదాపు రూ. 1 లక్షా 85 వేల 396 రూపాయలు సహాయం అందించడం జరుగుతుందన్నారు. దానిమ్మకు ఎకరానికి రూ. 2 లక్షల 16 వేల 417 రూయలు, డ్రాగన్ ఫ్రూట్కు అర ఎకరానికి రూ. 2 లక్షల 714 రూపాయలు మద్దతు లభిస్తుందని వివరించారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4,000 ఎకరాలకుపైగా పండ్లు, పూల తోటలు పెంపకాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని, ఇప్పటివరకు మూడు వేల ఎకరాలను ఉద్యాన పంటల సాగుకు గుర్తించడం జరిగిందన్నారు. లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది నిబద్ధతతో కృషిచేయాలన్నారు. మిర్చి, పత్తి, కూరగాయలు, మొక్కజొన్న పంటలతో పాటు గట్ల చుట్టూ కూడా కొబ్బరి, మునగ, నిమ్మ, జామ, దానిమ్మ వంటి వాటిని చేపట్టి అదనపు ఆదాయాన్ని పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డ్వామా పీడీ ఎ.రాము, సహాయ పీడీ పార్థసారథి, డ్వామా జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉష తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో కన్నప్ప చిత్ర బృందం సందడి

**విజయవాడ సెంట్రల్, జూలై 8(మనం న్యూస్):** మంచు విష్ణు నటించిన కన్నప్ప చిత్రం విజయం సాధించడం తనకెంతో ఆనందంగా ఉందని ప్రము ఖ నటుడు మంచు మోహన్ బాబు తెలిపారు. మంగళవారం నాడు కన్నప్ప చిత్రం విజయోత్సవం లో భాగంగా నాగ సాధువులు, మాతాజీలు గురు వులతో కలిసి ఆయన విజయవాడలో కన్నప్ప చిత్రాన్ని వీక్షించారు. కన్నప్ప చిత్రానికి ఇంతటి ఘన విజయం అందించినందుకు ప్రేక్షకులకు మోహన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిత్రాన్ని నిర్మిం చడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. కాళహస్తీ లోని భక్త కన్నప్ప జీవిత చరిత్రను ఆధారంగా చేసుకు ని, కొన్ని మార్పులతో ఈ చిత్రాన్ని నిర్మించామన్నారు. కన్నప్ప చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభి స్తోందన్నారు. తెలుగు ప్రజ లందరూ తప్పక కన్నప్ప చిత్రాన్ని వీక్షించాలని కోరారు. మంచు విష్ణు కన్నప్ప పాత్రలో జీవించాడని తెలిపారు. హిందూ మతం ప్రచారంలో భాగంగా గజల్ శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో విశ్వహిందూ పరిషత్, పలు ఆశ్రమాలకు చెందిన మాతాజీలు, గురూజీలు భారీ ఎత్తున తరలి వచ్చారు. కన్నప్ప చిత్రం ప్రతి ఒక్కరూ చూడాలని గజల్ శ్రీనివాస్ అన్నారు. మోహన్ బాబు మీద అభిమానంతో ఇంతమంది స్వామీజీలు భారీ ఎత్తున తరలివచ్చారన్నారు. హిమాల యాల నుండి స్వామీజీలు రావడం విశేషమన్నారు. అనంతరం అఘోరాలకు, నాగ సాధువులకు, మాతాజీలకు మోహన్ బాబు శాలువా కప్పి సత్కరించారు.



# చేతి వృత్తి దారుల సంక్షేమానికి పథకాలు అమలు చేయాలి

## కులం పేరుతో జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి



**ఆదోని, జూలై 8 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, చేతి వృత్తి దారుల సంక్షేమానికి అనువైన పథకాలను అందించాలంటూ జిల్లా కేంద్రంలోని ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వృత్తి దారుల సమాఖ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి యు.కారన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి వీరేష్, జిల్లా సమితి సభ్యులు సుదర్శన్ తదితరులు మాట్లాడుతూ, వయసుతో సంబంధం లేకుండా అన్ని వృత్తి దారులకు సబ్సిడీ రుణాలు, భవన స్థలాలు, పింఛన్లు, పనిముట్లు అందించాలన్నారు. వారు మాట్లాడుతూ,ఎన్నికల ముందు చేతివృత్తిదారుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి. బీసీ, ఎస్సీ, మైనారిటీలకు చెందిన వృత్తి దారులకు కార్పొరేషన్ల ద్వారా కనీసం రెండు లక్షల రూపాయల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. అలాగే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల భూస్థలం కల్పించి, ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయల సాయం అందించాలి అని డిమాండ్ చేశారు. అలాగే, చేతి వృత్తిదారులందరికీ ప్రభుత్వ సహకారంతో అవసరమైన పనిముట్లు అందించాలన్నారు. వృత్తి వలన జీవనం సాగించే వారు ఆర్థికంగా సుస్థిరత సాధించేందుకు ప్రతి చర్య తీసుకోవాలని, ఈ వర్గానికి చెందిన 50 ఏళ్లు దాటిన వారికి తక్షణమే పింఛన్ మంజూరు చేయాలని పేర్కొన్నారు.కులం ఆధారంగా జరుగుతున్న సామాజిక వివక్షత, దాడులను నిరోధించేందుకు సామాజిక భద్రత చట్టం ను రూపొందించి, అమలు చేసి వృత్తి దారులను రక్షించాలి అని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ వినతి కార్యక్రమంలో సిపిఐ నాయకులు శివరాములు, కొత్తూరు ఈరన్న, నాగరాజు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో వృత్తి దారులు హాజరై, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు.

# పంచాయతీ పురోగతి సూచనలపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం



**జూపాడుబంగ్లా, జులై 8 (మనం న్యూస్):** కమిషనర్ ఏ పీ ఎస్ ఐ ఆర్ డి పి ఆర్, విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు (పి ఎ ఐ 2.0 ) పై రాష్ట్రము నందలి అన్ని జిల్లాల యందు పంచాయతీ సూచనల పై జిల్లా స్థాయిలో 5 వ తేదీ జులై నెల 2025 న మండల పరిషత్ కార్యాలయము నంద్యాల నందు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా అందరూ మండల పరిషత్ అభివృద్ధి సంబంధిత మండలంలోని గ్రామపంచాయతీ ల నుండి ఒక పంచాయతీ కార్యదర్శికి మరియు మండల లెవెల్ కంప్యూటర్ ఆపరేటర్లకు జిల్లా స్థాయి నందు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది, కావున 9 వ తేదీ జులై నెల 2025 బుధవారం నా ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని, జూపాడు బంగ్లా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గోపికృష్ణ, తెలియజేశారు, కావున సదరు ఆదేశాల మేరకు పంచాయతీ పురోగతి సూచనలపై జరుగునటువంటి శిక్షణ కార్యక్రమమునకు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఏఎన్ఎం, లు శిక్షణ కార్యక్రమమునకు తప్పక హాజరుకావలెనని ఆయన తెలియజేశారు శిక్షణ కార్యక్రమమునకు హాజరవు సమయమున వారి యొక్క ఆదర్ జిరాక్స్ కాపీలను కార్యాలయము నందు సమర్పించాలని తెలియజేశారు.

## ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో
# బీఎల్ఓలకు శిక్షణ




- ఓటర్ల నమోదు కీలక బాధ్యత బూత్ లెవెల్ ఆఫీసర్లదే
- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఆదోని, జూలై 8 (మనం న్యూస్):** భారత ఎన్నికల సంఘం, ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలెక్షన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఆదోని అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బూత్ లెవెల్ ఆఫీసర్ల 6 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ జూలై 8, 9, 11, 14, 15, 16 తేదీల్లో సబ్ కలెక్టర్ కార్యాలయంలో కొనసాగనుంది.ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆదోని ఎన్నికల అధికారి మరియు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ, ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 విధానం బీఎల్ఓల క్షేత్రస్థాయి పనితీరుతోనే ప్రారంభమవుతుంది. కాబట్టి బీఎల్ఓలు నియమాలను సమగ్రంగా అర్థం చేసుకోవాలి. బూత్ స్థాయిలో ఓటర్ల గుర్తింపు, అర్హులైన వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించే బాధ్యత బీఎల్ఓలదే అని చెప్పారు.ప్రతిరోజు 30-50 మంది బీఎల్ఓలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైనవారికి సర్టిఫికెట్లు అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వెంకటేశ్వర్లు, తహశీల్దారు రమేష్, ఉప ఎన్నికల తహశీల్దారు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన వైయస్సార్సీపి సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి...



**తుగ్గలి జులై 8(మనం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ను వైయస్సార్సీపి సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి బొందిమడుగులకు ఈశ్వర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి మెమెంటో అందజేశారు. ఇటీవల బొందిమడుగుల గ్రామానికి చెందిన ఈశ్వర్ రెడ్డి కు వైయస్సార్సీపి సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా పదవి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని,అలాగే అభివృద్ధి నిలిచిపోయింది అన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజల తో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తనకు పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,అలాగే పదవి ఇచ్చిన వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ,వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్‌గా
# అప్పా వేణుగోపాల్ రాయల్



**తుగ్గలి జులై 8(మనం న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్లపల్లె గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ గా అప్పా వేణుగోపాల్ ను ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వు లు జారీ చేసింది. మెంబర్లుగా దిగువ చింతల కొండ కు చెందిన జి. చిన్న పెద్దయ్య,రాంపురం గ్రామానికి చెందిన పి. భీమలింగప్ప ల ను ప్రభుత్వం నామినేటెడ్ కింద నియమించారు.ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులుగా నియమించిన అప్పా వేణుగోపాల్ గతము నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ క్రమశిక్షణ గల మంచి నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు.ఆయనను చైర్మన్ గా నామినేటెడ్ చేయాలని ప్రభుత్వానికి శాసనసభ్యులు కే యి .శ్యామ్ కుమార్ ప్రతిపాదన ల ను ప్రభుత్వానికి పంపడంతో ప్రభుత్వం అప్పా వేణు గోపాల్ రాయల్ చైర్మన్ గా నియమించారు.

# 100శాతం సబ్సిడీతో ఐఆర్‌జీ 52 కందులు పంపిణీ



- వ్యవసాయ అధికారి ఉషారాణి

**దేవనకొండ, జులై 8 ( మనం ప్రతినిధి):** మండల కేంద్రమైన దేవనకొండకు 39 క్వింటాలు ఎల్ ఆర్ జి 52 రకం కందులు వచ్చాయని వ్యవసాయ అధికారి ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ.... గ్రామాల్లోని వైద్య సేవ కేంద్రాల్లో ఆధార్ కార్డు తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రంగన్న, అబ్దుల్ సలాం, మల్లికార్జున, కళావతి భాయి, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు బ్రాండ్ కలిగి ఏకైక సీఎం చంద్రబాబు



**పత్తికొండ జులై 8 (మనం న్యూస్ ):** వెన్నుపోటు బ్రాండ్ కలిగి ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని వైఎస్ఆర్సిపి కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి అన్నారు.పత్తికొండలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం గోపాల్ ప్లాజా లో జరిగింది.నియోజకవర్గ పరిధిలోని ఐదు మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశానికి హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ, కార్యకర్తల్లో భయాన్ని సృష్టించాలని చూస్తుందని వైసిపి నేతలు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపిందని జగనన్నకు తోడుగా, పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ఎండగొట్టేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని నేతలు సూచించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప-గడపకు వెళ్లి బాబు ఇచ్చిన పథకాలు అమలు చేశారా లేదా అన్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని నేతలు పిలుపునిచ్చారు. బాబు చేసిన మోసాన్ని ప్రజలకు వివరిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా టిడిపి నాయకులు ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. ఎమ్మెల్సీ మధుసూదన్ మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబునాయుడు ప్రజలను హామీలతో మోసం చేశారన్నారు. వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి పేదల ఇళ్లకు నవరత్నాలు చేర్చారన్నారు. కర్నూలు జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు ఆలూరు శశికళ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వైసీపీ నాయకుల మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారని పథకాలను అమలు చేయకుండా ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని రోజురోజుకీ అరాచకాలు మితిమీరుతున్నాయని తెలియజేశారు. మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేదాకా ప్రజల తరఫున పోరాడుతామన్నారు. అనంతరం 'చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' పేరుతో క్యూర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. స్మార్టు ఫోన్ ద్వారా కూటమి ఇచ్చిన హామీలు ఎన్ని.. ఎగ్గొట్టినవి ఎన్ని.. అనేది చూసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి,పత్తికొండ నియోజకవర్గం ఎంపీపీ లు, జడ్పిటిసిలు,మండల కన్వీనర్లు, రాష్ట్ర అనుబంధ సంఘాల నాయకుల,జిల్లా కమిటీ నాయకులు, అనుబంధ సంఘ జిల్లా కమిటీ నాయకులు, పత్తికొండ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కమిటీ నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచులు, ఎంపిటీసీలు, వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల సంఖ్యను బట్టి రెండుగా విభజించవచ్చు

- డిప్యూటి కలెక్టర్ అనురాధ



**మంత్రాలయం , జూలై 8, మనం న్యూస్ :-** ఒక పోలింగ్ స్టేషన్ లో 1200 మంది ఓటర్లు ఉంటే దానిని రెండు గా విభజించవచ్చని మంత్రాలయం నియోజకవర్గ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ పేర్కొన్నారు. మంగళవారం మంత్రాలయం లోని తహశీల్దార్ కార్యాలయంలో నాలుగు మండలాల తహశీల్దార్లు , గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు తో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో 35 పోలింగ్ స్టేషన్ లో 1200 మంది ఓటర్లు కంటే ఎక్కువ ఉంటే దానిని రెండు గా విభజించవచ్చాలని , దీనిపై రాజకీయ పార్టీలు అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలను ఆధునికీకరణ చేయాలని , కొత్త పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి , కోసిగి తహశీల్దార్ వేణుగోపాల్ , పెద్దకడుబూర్ తహశీల్దార్ గీతా ప్రియదర్శిని , కౌతాళం తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి , మంత్రాలయం ఉప తహశీల్దార్ గురురావు , బిజెపి పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు బోయ వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆశ్రయం పొందుతున్న బాలుడు



**గన్నవరం, జూలై 08 (మనం న్యూస్):** అభం శుభం తెలియని ఓ పసివాడు దారి తప్పి విజయవాడ సమీపంలోని గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఒంటరిగా పోలీసులకు కనిపించాడు. వెంటనే బాలుడిని చేరదీసిన పోలీసులు వివరాలు అడిగారు. అందుకు ఆ బాలుడు తన పేరు అనిల్ కుమార్ అని, తండ్రి పేరు శివ మెకానిక్ అని, తల్లి పేరు ప్రసన్న అని, తమది చల్లపల్లి విజయవాడ అని పోలీసులకు చెబుతున్నాడు. దీంతో గన్నవరం పోలీసులు పరిసర ప్రాంతాల పోలీసు స్టేషన్లకు,మీడియాకు సమాచారం అందించారు. బాలుడి తల్లి దండ్రుల గురించి కానీ, ఈ బాలుడి గురించి గాని ఎవరికైనా వివరాలు తెలిస్తే గన్నవరం పోలీస్ స్టేషన్ సిఐ గన్నవరం 9440627041, ఎస్ ఐ గన్నవరం 9440627042 ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని గన్నవరం పోలీసులు కోరుతున్నారు.

# దసరా ఉత్సవాలకు ఇఒ ముందస్తు ప్రణాళిక



**విజయవాడ పశ్చిమ, జూలై 08 (మనం న్యూస్)** దసరా ఉత్సవాలకు దుర్గమ్మ ఆలయ కార్య నిర్వహణాధికారి శీనా నాయక్ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. రానున్న దసరా మహోత్సవాలకు కొత్తగా నిర్మాణంలో ఉన్న భవనాలను అనగా అన్నదానం, ప్రసాదంతో పాటు దసరా ఉత్సవాలకు ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపైన పలు ప్రణాళికలను పరిశీలించి, సెప్టెంబర్ మొదటి వారం వరకు ఎంత పని అవుతుందో, అన్ని పనులు పూర్తి చేసి కొత్త భవనాలను భక్తులకు అన్న ప్రసాదం వితరణ, ప్రసాదాలు తయారీకి తాత్కాలికంగా వాడుకోవడానికి అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ సిబ్బందిని కార్యనిర్వాహణాధికారి శీనా నాయక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వి ఎస్ ఆర్ కోటేశ్వరరావు, డి రవీంద్ర , ఏ మస్తాన్, ప్రసాదం తయారీ కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# విజయ పాల డైరీ ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ



**గడివేముల, జూలై 8(మనంన్యూస్):** నంద్యాల విజయ పాల డైరీ ఆధ్వర్యంలో మంగళవారం గడివేముల మండల కేంద్రంలో విజయ పాల కేంద్రంలో విజయ డైరీ ఫీల్ ఆఫీసర్ పీ మధుసూదన్ రెడ్డి మరియు పెయిడ్ సెక్రెటరీ పిఎస్ నారాయణ పాల ఉత్పత్తిదారులకు బోనస్ ను అందజేశారు.2024 సంవత్సరంలో పాల ఉత్పత్తిదారులకు లీటర్ కు రెండు రూపాయల చొప్పున దాదాపు 32 మంది పాల ఉత్పత్తిదారులకు 36,200 చెల్లించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డిమాట్లాడుతూ బోనస్ చెల్లింపుతో పాటు అధిక ధర చెల్లించడంలో విజయ మిల్క్ డైరీ జిల్లాలోనే ముందువరసలో ఉందన్నారు. పాడి రైతులు, వినియోగదారులు రెండు కళ్ళుగా పని చేస్తోందని, పలు రకాల పరీక్షలు చేసిన తర్వాత వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన పాల పదార్థాలు అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులు నాగన్న, శ్రీను, రామచంద్రుడు, మారెన్న మరియు మలన్ బి లు పాల్గొన్నారు.

# అన్నదాతను ముంచిన కూటమి ప్రభుత్వం

- గిట్టుబాటు ధర లేక ఇండ్లలోనే మగ్గుతున్న ధాన్యం...
- సూపర్ సిక్స్ పేరుతో బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ



**గడివేముల.మనం న్యూస్:** ఏడాది కూటమి పాలనలో ప్రజలు మోసపోయిన విధానాన్ని ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త ప్రతి గ్రామములో ప్రజలకు తెలియ చేయాల్సిన బాధ్యత వైసిపి కార్యకర్తకు ఉంటుందని మండల కేంద్రమైన గడివేముల వైసిపి కార్యాలయం నందు వైసిపి మండల కన్వీనర్ మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల్ జిల్లా పరిశీల కురాలు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు చేసిన మోసాలను చంద్రబాబు షూరిటీ.. మోసం గ్యారంటీ అనే క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి చంద్రబాబు మీకు ఎంత అప్పు ఉన్నారో చూపిస్తుందని ఈ సమావేశంలో తెలిపారు. అబద్దాల హామీతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడును ప్రజలు విస్మరిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఇంతవరకు రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ధాన్యం అమ్ముడుపోగా ఇండ్లలోనే మగ్గుతున్నాయని రైతులు బాధపడుతున్నారని తెలిపారు. మోసపూరిత రాజకీయాలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఎటువంటి పథకాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. జిందాల్ యాజమాన్యం కష్టపడే వారికే కాంట్రాక్టు ఇవ్వాలని అధికారంతో సంబంధం లేకుండా కష్టపడే వారికి కాంట్రాక్ట్ పనులు ఇవ్వాలని జిందాల్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. సోలార్ లో భూములు కోల్పోయిన రైతులకు ఎటువంటి కమిషన్లకు పాల్పడకుండా రైతులకు నష్టపరిహారం అందించామని తెలిపారు. పరిశ్రమలు వస్తే గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు నాగ మద్దమ్మ, ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ బాల చిన్ని, నంద్యాల వెంకటేశ్వర్లు, మండల వైసీపీ కన్వీనర్ మధుసూదన్ గుప్తా, శివరాం రెడ్డి, రఘు మాధవరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, బండపల్లి రమేష్, గోపాలయ్య, శ్రీకాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి, శివానందరెడ్డి, మేఘనాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పుల్లయ్య, కోటమద్ది నాగేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్

- మాదకద్రవ్యాలపై ఎస్సై విస్తృత దాడులు



**తుగ్గలి జులై 8(మనం న్యూస్ ):** మండల కేంద్రమైన తుగ్గలి లో మంగళవారం సూపరింటెండెంట్ పోలీస్ విక్రంత్ పటేల్ ఆదేశాల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ బాల నరసింహులు ఆధ్వర్యంలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ లో భాగంగా పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న షాపులపై దాడులు చేశారు. సరుకులను సీజ్ చేసి మూడు కిరాణా షాపుల యజమానులకు జరిమానా విధించారు.ఎస్సై మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో 100 మీటర్ల దూరంలో మత్తు పదార్థాలు అమ్మడం,బహిరంగ ప్రదేశాల్లో సిగ్రెట్ తాగడం,కిరాణా షాపుల్లో అమ్మిన యెడల చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని కిరణా షాప్ యజమానులకు ఎస్సై హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,మహిళా పోలీస్ శాంతి కుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

- వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వైసిపి నాయకులు



**బేతంచేర్ల, జూలై8 మనం న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు పట్టణంలో వైసిపి కార్యాలయం లో మండల అధ్యక్షుడు బుగ్గన నాగభూషణ్ రెడ్డి వైసీపీ పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ వైసిపి మండల కన్వీనర్ తిరుమలేశ్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు బుగ్గన నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారు పేద ప్రజల కోసం 108 104 అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకాలు నాణ్యమైన విద్య గృహాలు ఏర్పాటు చేశారని ప్రమాదవశాత్తు వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించడంతో వారి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి బాటలోనే ప్రజలకు సేవ చేయాలని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నారు అన్నారు అనంతరం బైకలతో ర్యాలీగా వెళ్లి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నివాళులు అర్పించారు అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బాలింతలకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ కాజా హుస్సేన్ మూర్తుజావలి బాబుల్ రెడ్డి గూని నాగరాజు సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తంగడంచ భూముల అభివృద్దే సిపిఐ ధ్యేయం

- అభివృద్ధి చేస్తే నియోజకవర్గంలో నిరుద్యోగత ఉండదు
- జైన్ పరిశ్రమ ఎవరికోసమో ప్రభుత్వం సమాధానం చెప్పాలి
- రాబోయే రోజుల్లో ప్రత్యక్ష పోరాటాలు
- తిండైనా పెట్టండి జైలుకైనా పంపండి అనే నినాదంతో పోరాడుతాం
- సీపీఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు



జూపాడుబంగ్లా, జులై 8 (మనం న్యూస్): జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ ఫారం 1600 ఎకరాల ప్రభుత్వ భూములను అభివృద్ధి చేసి ఈ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేంత వరకు సిపిఐ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని,పాలక ప్రభుత్వాలు భూములు అభివృద్ధి చేయడంలో విఫలం చెందుతున్నాయని జైన్ పరిశ్రమ ప్రారంభించి ఏడు సంవత్సరాలైనా ఒక్కరికి కూడా ఉపాధి లభించలేదని,ఈ విషయంపై మెగా సీడ్ పార్క్ జైన్ పరిశ్రమ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నిర్లక్ష్యం చేస్తే నిరుద్యోగ యువతతో ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడతామని సిపిఐ జిల్లా నాయకులు ఎం..రమేష్ బాబు అన్నారు.. మంగళవారం తంగడంచ గ్రామ సిపిఐ శాఖ సమావేశం శీను, సలీం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఎన్ ఎస్సి తర్వాత తంగడంచ భూములను అభివృద్ధి చేయాలని సిపిఐ అనేక పోరాటాలు నిర్వహిస్తుందని గతంలో జైన్ పరిశ్రమంలో ఉద్యోగాలు కల్పించాలని యువగర్జన నిర్వహించిందని,అయితే ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు, యువ్వగలం పాదయాత్రకు వచ్చిన నారా లోకేష్,జైన్ పరిశ్రమను పరిశీలించి తక్షణమే యువతకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారని ఆ హామీని అమలు చేయడంలో ఎందుకు వెనకాడుతున్నారని వారన్నారు.. దేశంలోనే నల్లరేగడి పొలాలను పనికిరాని పరిశ్రమలో కేటాయిస్తే ఆందోళన తప్పదని ఈ ప్రాంత యువత నిరుద్యోగ రూపుమాపడానికి ఏ పోరాటానికైనా సిపిఐ సిద్ధపడుతుందన్నారు. అవసరమైతే పోరాటాలతో తిండైనా పెట్టండి జైలుకైనా పంపించండి అనే నినాదంతో పోరాడుదాం అన్నారు.. ఈ భూముల్లో కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. పనికిరాని భూములుగా మిగిలిపోవడం వల్ల అడవిని తలపిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని ఆక్రమణకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సమస్యల సాధనకు జూలై 13న సిపిఐ మండల మహాసభ వైయస్సార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.. తంగేడంచ గ్రామ సిపిఐ నూతన శాఖను ఎన్నుకున్నారు. శాఖ గౌరవ సలహాదారులుగా దివాకర్, శ్రీరాములు, శాఖ కార్యదర్శిగా శీను, సహాయ కార్యదర్శి గా సలీం, చెంచన్న, అలం, వలి తిక్క స్వామి, రమణ,లతో పాటు 19మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలు



తుగ్గలి జులై 8(మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు మంగళవారం తుగ్గలిలో వైయస్సార్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాసగృహం నుండి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసలు రెడ్డి,ఐటీ వింగ్ విభాగం తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా వైయస్సార్ విగ్రహం వద్దకు బయలుదేరి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్,జడ్పిటిసి పులికొండ నాయక్, మాజీ జెడ్పిటిసిలు పగిడిరాయి జగన్నాథ్ రెడ్డి,నారాయణ నాయక్,వైసీపీ నాయకులు అమర్నాథ్ రెడ్డి లు మాట్లాడుతూ అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు.ప్రతి పేదవాడి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి ఉన్నారని రాష్టం లో మైనారిటీ లకు 4% రిజర్వేషన్ తెచ్చింది రాజశేఖర్ రెడ్డి అని అపదలో ఫోన్ చేస్తే 108,104 కుయ్ కుయ్ అంటు ప్రతి గ్రామం లో పేదల చెంతన ప్రత్యేక్షం అవుతున్నయంటే వైయస్సార్ చలువే అన్నారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి ఎంపిటిసి దేవరాజు,వైసిపి నాయకులు ఆర్టీఐ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు,విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షులు రాజశేఖర్, వైసిపి మండల కమిటీ కార్యదర్శి సత్యనారాయణ,సంఘాల సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్పి కౌతాళం మండల అధ్యక్షుడుగా కుంభళనూర్ శంకరప్ప



కౌతాళం, జూలై 8 మనం న్యూస్: ఎంఎస్పి, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు ఆదేశాల మేరకు కౌతాళం మండలం ఎంఎస్పి అధ్యక్షులుగా కుంభళనూర్ శంక్రప్ప ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి ఈ పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అలాగే ఈ పదవి రావడానికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అలాగే దళితుల అభివృద్ధికి తోడ్పడుతూ దళితుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఆయన తెలియజేశారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత వైఎస్సార్



మహానంది, జులై8 (మనంన్యూస్): అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైసీపీ మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి పురస్కరించుకొని, రైతు సేవ కేంద్రం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైసీపీ నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన అపర భగీరథుడు డాక్టర్ వైఎస్సార్ అని అన్నారు.రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దేనని అన్నారు.అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. ప్రతి పేదవాడి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి ఉన్నారని రాష్టం లో మైనారిటీ లకు 4% రిజర్వేషన్ తెచ్చింది రాజశేఖర్ రెడ్డి అని అపదలో ఫోన్ చేస్తే 108,104 కుయ్ కుయ్ అంటు ప్రతి గ్రామంలో పేదల చెంతన ప్రత్యేక్షం అవుతున్నయంటే వైయస్సార్ చలువే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,గాజులపల్లె వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి,కందుల రఘురామి రెడ్డి, అశోక్ రెడ్డి,కృష్ణా రెడ్డి, మనోహర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేయండి

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



కౌతాళం,జూలై 8 మనం న్యూస్: శ్రావణమాసం ఉత్సవాలకు భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో 2025 శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ ప్రాంతంలో జరుగుచున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జూలై 25 నుండి ఆగస్టు 23 వరకు జరిగే శ్రావణమాస ఉత్సవాలకు ఊరుకుంద ఈరన్న స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్, పార్కింగ్,బారికేడ్లు,బస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవ సమయంలో ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతతో పాటు బారికేడ్లు, సిసి ఫుటేజ్ కెమెరా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ఉత్సవాలను విజయవంతంగా చేయాలని అధికారులకు సూచించారు.అలాగే ఆలయ సమీపంలో గ్రీవెన్స్ సిస్టమ్ ఏర్పాటు చేసి,భక్తులు తమ సమస్యలను అర్జీ రూపంలో నమోదు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. నమోదు అయిన వినతులను తక్షణమే పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం వారి శ్రావణమాస ఉత్సవాలు - 2025 పోస్టర్ ను అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు ఆలయ పెద్దలు ఆలయ మర్యాదలతో సబ్ కలెక్టర్ కి స్వాగతం పలికి, స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఉపేంద్ర బాబు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ రాజు, సీఐ అశోక్ కుమార్, ఆయా సంబంధిత అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి రావలసిన న్యాయమైన వాటా రావాల్సిందే!

- మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న



మంత్రాలయం, జూలై 8(మనం న్యూస్): ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యం మేరకు జనసేన పార్టీకి రావలసిన న్యాయమైన వాటా రావల్సిందేనని మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న అన్నారు. మంగళవారం ఎమ్మిగనూరులో మర్యాదపూర్వకంగా తిక్కారెడ్డిని కలిశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉంది కనుక జనసేన పార్టీకి రావలసిన వాట ప్రకారంగా నామినేటెడ్ పదవులు, రేషన్ డీలర్స్, బుక్ కీపర్స్, ఫీల్ అసిస్టెంట్లు, మేటీలు, సహకార బ్యాంకు చైర్మన్ లు, మెంబర్స్, దేవదాయ శాఖ చైర్మన్ లు, మెంబర్స్, ప్రతి దానిలోను జనసేన పార్టీ వాట ప్రకారంగా జనసేన పార్టీకి ఇవ్వవలెనని లక్ష్మన్న వినతి పత్రం సమర్పించారు. దీనికి తిక్కా రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ జనసేన లెటర్ ప్యాడ్ లను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి మీకు రావలసిన న్యాయమైన వాటా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.అనంతరం వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ ,మా జనసేన పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు మంత్రాలయం నియోజకవర్గం లో జనసేన పార్టీ ఫైవ్ మాన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనేక పర్యాయాలు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి తో ఫైవ్ మాన్ కమిటీ సమావేశమై చర్చించడం జరిగిందన్నారు. కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కా రెడ్డి తో మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న చర్చలు గౌరవ మర్యాదలు ఇచ్చిపుచ్చుకునే ధోరణి లో సూద్భావ వాతావరణంలో ఏ పార్టీకి నష్టం జరగకుండా, ఎన్డీఏ కూటమి రాబోవు కాలంలో మరింత బలపడే దిశగా ఇద్దరు కలిసి మాట్లాడారు. దీనితో ఎన్డీఏ కూటమి మరింత బలపడుతుందని ఇద్దరు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో , జిల్లాలో , మంత్రాలయం నియోజకవర్గం లోని నాయకులు కానీ కార్యకర్తలు కానీ అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రతి కార్యకర్తకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ న్యాయం చేస్తారని వాల్మీకి బి లక్ష్మన్న జనసేన పార్టీ కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు.

## మహానేత వైఎస్



కౌతాళం జూలై 8 మనం న్యూస్: మండల కేంద్రమైన కౌతాళంలో మంగళవారం రోజున డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందినీ ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు రుణమాఫీ,అవ్వదాతలకు పెన్షన్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్,ఆరోగ్యశ్రీ, అత్యవసర వాహనం 108, మరియు ఇలాంటి ఎన్నో పథకాలు తీసుకొచ్చి ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన మహా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఇలాంటి మహానేతకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపతిరాజు, కుమార్ రాజు,అప్పులు డాక్టర్, ఆనంద్,ఉపేంద్ర గౌడ్,సత్య గౌడ్, రాము,జంబయ్య, మూలేమానే నరసింహులు, డ్రైవర్ లింగన్న, చరణ్, ఎన్టీఆర్ నగర్ వీరేష్,మోదిన్ సాబ్, వైయస్సార్సీపి కార్యకర్తలు దాట్ల యూత్ పాల్గొన్నారు.

## హంద్రీ-నీవా ప్రధాన కాలువ ద్వారా పి. కోటకొండ చిన్నోని చెరువుకు సాగునీరు మళ్లించాలి

- పి. కోటకొండ గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం
- ఘనంగా సిపిఐ పి. కోటకొండ శాఖ మహాసభలు




దేవనకొండ, జులై 8 ( మనంన్యూస్): హంద్రీ-నీవా ప్రధాన కాలవ ద్వారా పి. కోటకొండ చిన్నోని చెరువుకు సాగునీరు అందించాలని, గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావులు డిమాండ్ చేశారు. మంగళవారం భారత్ కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) పి. కోటకొండ శాఖ మహాసభలు ఆ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరాముడు ఆచారి జండా ఆవిష్కరణ చేసి అనంతరం శాఖ మహాసభలు శాఖ కార్యదర్శి జక్కల. హరిచంద్ర అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మోడీ ప్రభుత్వం నల్లధనం తీసుకొని వచ్చి దేశంలో ఉన్నటువంటి ప్రజల అకౌంట్లో 15 లక్షలు వేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా ఎవరి అకౌంట్లో చెల్లి గవ్వ వేయలేదన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. అనంతరం శాఖ నూతన కమిటీని ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. శాఖ కార్యదర్శిగా..... ఎన్.ఓంకార్ వీరితోపాటు 15 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవం ఎన్నుకున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు తెలిపారు.

## నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- బైక్ ర్యాలీ నిర్వహించిన సిఐటియు -ఏఐటీయూసీ ప్రజాసంఘాలు

పత్తికొండ జులై 8(మనం న్యూస్ ): లేబర్ లేబర్ కోడ్ రద్దు పై కార్మిక చట్టాల పునరుద్ధరణకై జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం సిఐటియు, ఏఐటి యుసి, ఆధ్వర్యంలో పత్తికొండ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని సిఐటియు జిల్లా నాయకులు దస్తగిరి,ఏఐటియుసి జిల్లా నాయకులు ఎన్.కృష్ణ,జండా ఊపి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సార్వత్రిక సమ్మెలో కార్మిక సంఘాలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికుల పనిగంటలు లేబర్ కోడ్ కార్మిక చట్టాలు పునరుద్ధరణకు సిఐటి యు ఏఐటియుసి ఆధ్వర్యంలో పట్టణంలోని




స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ సభ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి,సిఐటియు మండల కార్యదర్శి డి. గోపాల్ సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర, ఏఐటియుసి మండల కార్యదర్శి ఏం. రంగన్న, ఏఐటీయూసీ నాయకులు గుండు బాషా, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు కాశి, సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, సివిల్ సప్లై గోడౌన్ హమాలీలు పాతపేట హమాలీలు తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ వైయస్సార్ జయంతి వేడుకలు

కౌతాళం జూలై 8 మనం న్యూస్: కౌతాళం మండలంలో మంత్రాలయం శాసన సభ్యులు వై.బాల నాగిరెడ్డి మరియు దేశాయ్ ప్రహ్లాదాచారి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేశాయ్ ప్రహ్లాద ఆచారి మాట్లాడుతూ వైయస్సార్ అంటే మొట్టమొదటిగా గుర్తుకొచ్చే పథకాలు రైతు రుణమాఫీ, అవ్వ తాతలకు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ అత్యవసర వాహనం 108,మరియు104 ఆరోగ్య సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్,అన్ని పేదల జీవితానికి సంబంధించి ఆయన ఆవిష్కరించిన పథకాలు ప్రజల జీవితాలలో చెరగని ముద్రవేశాయి ముఖ్యంగా ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచింది ఇలాంటి మహ నేతకు నివాళులర్పించడం చాలా గొప్ప విషయమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అవతారం కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్,వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, వెంకటరామరాజు,ఉప సర్పంచ్ సత్రి తిక్కయ్య,వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే రామన్న,అబ్దుల్ సమద్, దివ్యాంగుల మండల అధ్యక్షులు ఎస్ఎస్ వి షేక్షావలి బీమా యూత్ అధ్యక్షులు భీమేష్, పొదలకుంట మదిరి ఎంపీటీసీ ముకన్న,వార్డ్ మెంబర్ డింగి రామకృష్ణ, నర్సిరెడ్డి,కె. నారాయణ,పూజారి తాత,ఎన్టీఆర్ నగర్ వీరేష్, చిన్న భాష,వడ్డే హుసేని,వడ్డే అంజి,వడ్డే గురు మరియు పాల్గొన్నారు.

## వరి రైతులు భీమా నమోదు చేసుకోవాలి



మహానంది, జులై8 (మనంన్యూస్): రైతులు వరికి ఎకరాకు రూ.800 ప్రీమియం చెల్లించి ఆగస్టు 15లోగా కామన్ సర్వీస్ సెంటర్లలో పంట బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ చెన్నయ్య తెలిపారు. మంగళవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడిఏ చెన్నయ్య మాట్లాడుతూ మినుము పంటలో బెట్ట పరిస్థితులు ఉన్నప్పుడు లీటర్ నీటికి రెండు గ్రాముల యూరియా కలుపుకొని పిచికారి చేస్తే పంటను బెట్ట పరిస్థితుల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులు వరి పంటలో ఎకరాకు 20 కిలోల ముడి జింకు వాడాలని, పైపాటుగా కాంప్లెక్స్ ఎరువులు వాడరాదన్నారు. వరి పంటలో సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించి మానవాళి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కౌలుకు తీసుకున్న ప్రతి రైతు వెంటనే కౌలు కార్డులు తీసుకోవాలని, అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి సమస్యలు ఉన్న రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి గ్రీవెన్స్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఏఐసీ ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



మంత్రాలయం, జూలై 8 (మనం న్యూస్): నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా రాఘవేంద్ర కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి గుండెల్లో చిరస్మరణీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండలాధ్యక్షులు భీంరెడ్డి , కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి , వైస్ ఎంపిపి పులకుక్క రాఘవేంద్ర , సర్పంచ్ భీమయ్య , ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ , వైఎస్సార్ సీపీ నాయకులు వడ్డే నారాయణ , కురువ మల్లికార్జున , జనార్ధన్ రెడ్డి , వికేసి రఘు , శివ , బాస్కర్ , శాంతయ్య , బూదురు లక్ష్మీనారాయణ , బంగారబాబు , పేగులు రాము, మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం



- సంక్షేమ పథకాల అమలుతో ప్రతి ఇంట్లో సంతోషం
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నేతలు

తుగ్గలి జులై 8(మనం న్యూస్ ): ప్రతి పేదవాడి కళ సాకారం చేయడం కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు అన్నారు.మంగళవారం తుగ్గలి మండల పరిధిలోని ఎల్లమ్మగుట్టు తాండ,రోళ్లపాడు తాండ గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటింటికి తిరిగి ఓటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు లు మాట్లాడుతూ ఏడాదిలోనే సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని,ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారమే తల్లికి వందనం,మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు,పెన్షన్లు పెంపు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు.త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ,మహిళలకు ఉచిత బస్సు,నిరుద్యోగ భృతి లు అందిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తులసి నాయక్,రాజు నాయక్,శ్రీను నాయక్,మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్,మాజీ సర్పంచ్ వెంకటస్వామి,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ పక్కిరప్ప,శ్రీనివాసులు గౌడ్,మిద్దె వెంకటేశ్వర్లు,బాలన్న,సంఘాల కృష్ణ,మై రాముడు,మీసాల శేఖర్,ఏడవలి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో రికార్డు సృష్టించిన హీరోయిన్

## ట్రయథ్లాన్‌లో డబుల్ ఛాంపియన్‌షిప్



సినిమాలతో బిజీగా ఉన్నా ఇతర రంగాలపైనా కొందరు హీరోయిన్లు ఆసక్తి చూపిస్తుంటారు. వారిలో సయామీ ఖేర్ ఒకరు. ఫిట్‌నెస్‌కు అధిక ప్రాధాన్యం ఇచ్చే ఆమె విదేశాల్లో నిర్వహించే ట్రయథ్లాన్ పోటీల్లో పాల్గొంటుంటారు. ఏడాది వ్యవధిలో రెండు సార్లు 'ఐరన్‌మ్యాన్ 70.3' పూర్తి చేసిన తొలి భారతీయ నటిగా తాజాగా రికార్డు నెలకొల్పారు. గతేడాది సెప్టెంబరులో తొలిసారిగా మెడల్ అందుకున్న ఆమె.. ఇప్పుడు స్వీడన్‌లో నిర్వహించిన రేస్‌లో సత్తా చాటి మరో పతకం అందుకున్నారు. 1.9 కి.మీ. ఈత, 90 కి.మీ. సైక్లింగ్, 21.1 కి.మీ. పరుగు ట్రయథ్లాన్‌లో భాగం. అత్యంత కష్టమైన పోటీల్లో ఇదొకటి. తన విజయంపై స్పందించారు సయామీ ఖేర్. ఎంతో ఆనందంగా ఉందంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. క్రమశిక్షణతో ఏదైనా సాధ్యమే అని పేర్కొన్నారు. ప్రపంచానికి తానెంటో నిరూపించుకోవాలన్న ఉద్దేశంతో ఇదంతా చేయలేదని, తన మనసుకు నచ్చింది చేస్తున్నానని తెలిపారు. గతేడాది కన్నా ఈ ఏడాది రేస్‌ను 32 నిమిషాల ముందే పూర్తి చేశానని చెప్పారు. నాసిక్‌కు చెందిన సయామీ తెలుగు సినిమా 'రేయ్'తో తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల వచ్చిన హిందీ చిత్రం 'జాట్'లో కీలక పాత్ర పోషించారు.






## క్రికెట్‌లో కన్నా.. వింబుల్డన్‌లోనే ఎక్కువ ఒత్తిడి ఉంటుంది: విరాట్ కోహ్లీ

లండన్‌లోని సెంటర్ కోర్టులో జకోవిచ్, అలెక్స్ డి మినార్ మధ్య సోమవారం వింబుల్డన్ మ్యాచ్ జరిగింది. దీన్ని సతీసమేతంగా విరాట్‌కోహ్లీ వీక్షించాడు. ఈ మ్యాచ్ అనంతరం ఓ స్పోర్ట్స్ ఛానల్‌తో మాట్లాడాడు. క్రికెట్ కన్నా.. వింబుల్డన్‌లోనే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా, పాకిస్థాన్ మధ్య మ్యాచ్‌లు ఉన్నప్పుడు ఎంత తీవ్రమైన ఒత్తిడి ఉంటుందో, ప్రతి వింబుల్డన్ మ్యాచులోనూ అంతే స్థాయిలో ఉంటుందని వివరించాడు. ప్రేక్షకులతో కిక్కిరిసిన క్రికెట్ మైదానంలో ఆడటం కంటే.. సెంట్రల్ కోర్టులో వింబుల్డన్ ఆడటమే కాస్త కష్టమన్నాడు.

ఇటీవలే.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయోత్సవం సందర్భంగా బెంగళూరులో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మంది తమ ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన తర్వాత కోహ్లీ మళ్లీ ఇప్పుడే బయట కనిపించాడు.'క్రికెట్‌లో అభిమానులు ఆటగాళ్లకు దూరంగా ఉంటారు. కేవలం బౌండరీ దగ్గర ఫీల్డింగ్ చేసేవాళ్లే ప్రేక్షకులకు కాస్త దగ్గరగా ఉంటారు. కానీ వింబుల్డన్‌లో అలా కాదు. జనాలు మనకు చాలా దగ్గరగా ఉంటారు. ఇది ఒత్తిడిని పెంచుతుంది. ఈ కారణంగానే నాకు టెన్నిస్ ఆటగాళ్లంటే అపారమైన గౌరవం ఉంది.

## భారత్‌తో వన్డే సిరీస్.. జట్టును ప్రకటించిన ఇంగ్లాండ్



ఇంగ్లాండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌ల కోసం ప్రస్తుతం భారత మహిళల జట్టు యూకే పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఐదు టీ20ల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ముగియగా.. భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఈ పొట్టి సిరీస్ జులై 12న ముగుస్తుండగా.. 16 నుంచి ఇరుజట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభంకానుంది. ఈ సిరీస్ కోసం ఇంగ్లాండ్ 15మందితో కూడిన జట్టును ప్రకటించింది. ఎకిల్‌స్టోన్, మైయా బౌచియర్ తిరిగి వన్డే జట్టులోకి వచ్చారు.

ఇంగ్లాండ్ జట్టు: ఎమ్ ఆర్లాట్, టామీ బ్యూమాంట్, లారెన్ బెల్, మైయా బౌచియర్, ఆలిస్ కాప్సే, కేట్ క్రాస్, ఆలిస్ డేవిడ్సన్ రిచర్డ్స్, చార్లీ డీన్, సోఫియా డంక్లీ, సోఫీ ఎకిల్‌స్టోన్, లారెన్ ఫైలర్, అమీ జోన్స్, ఎమ్మా లాంబ్, నాట్ సీవర్ బ్రంట్ (కెప్టెన్), లిన్సే స్మిత్.

ఇంగ్లాండ్ %జు% భారత్ వన్డే సిరీస్ షెడ్యూల్
జులై 16 - తొలి వన్డే (సౌతాంప్టన్)
జులై 19 - రెండో వన్డే (లార్డ్స్, లండన్)
జులై 22 - మూడో వన్డే (చెస్టర్-లే-స్ట్రీట్)

## లార్డ్స్ టెస్ట్.. బెన్‌స్టోక్స్‌కు పెద్ద సవాలే: మైకేల్ అథర్టన్

ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా చేతిలో ఇంగ్లాండ్ ఘోర పరాజయం ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జులై 10 నుంచి లార్డ్స్‌లో జరగనున్న మూడో టెస్ట్ మ్యాచ్.. ఇంగ్లిష్ జట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్‌కు పెద్ద సవాలే అని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ మైకేల్ అథర్టన్ అన్నాడు. రెండో మ్యాచ్‌లో, టాస్ సమయంలో పొరపాటు జరిగిందని ఇంగ్లాండ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ అంగీకరించాడు. దీంతో బెన్‌స్టోక్స్ కెప్టెన్సీ సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తాయి. 'కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్‌కు లార్డ్స్‌లో జరగనున్న మూడో టెస్ట్ మ్యాచ్ కీలకం కానుంది. ఈ నేపథ్యంలో అతడు ప్రస్తుతం కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాడు. ఈ టెస్ట్ మ్యాచ్ అతని నాయకత్వ పటిమ, మానసిక, శారీరక సామర్థ్యానికి పరీక్ష కానుంది' అని మైకేల్ అథర్టన్ విశ్లేషించాడు. రాబోయే రెండు రోజులు బెన్‌స్టోక్స్‌కు చాలా ముఖ్యమని అథర్టన్ అన్నాడు. 'మొదటి టెస్ట్ మ్యాచ్‌కు, రెండో టెస్ట్‌కు మధ్యలో ఏడు రోజుల విరామం దొరికింది. కానీ రెండో, మూడో టెస్ట్ మ్యాచ్‌ల మధ్య కేవలం మూడు రోజులు మాత్రమే ఉంది.




# కీరవాణి తండ్రి కన్నుమూత



ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి ఇంట విషాదం నెలకొంది. ఆయన తండ్రి శివశక్తి దత్తా (92) మణికొండలోని తన నివాసంలో సోమవారం రాత్రి కన్నుమూశారు. ప్రముఖ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్‌కు సోదరుడు అయిన శివశక్తి.. పలు సినీ గీతాలను రచించారు.

శివశక్తి దత్తా అసలు పేరు కోడూరి సుబ్బారావు. 1932 అక్టోబరు 8న రాజమహేంద్రవరం సమీపంలోని కొవ్వూరులో జన్మించారు. చిన్నతనంలోనే కళలపై ఆసక్తి ఉన్న ఆయన.. ఇంటినుంచి వెళ్లిపోయి ముంబయిలోని ఓ ఆర్ట్స్ కాలేజీలో చేరారు. రెండేళ్ల తర్వాత కొవ్వూరుకు తిరిగొచ్చి కమలేశ్ అనే కలం పేరుతో చిత్రకారుడిగా పనిచేశారు. ఆ తర్వాత సంగీతంపై ఇష్టంతో గిటార్, సితార్, హార్మోనియం నేర్చుకున్నారు.అనంతరం మద్రాసు వెళ్లిపోయి సోదరుడు విజయేంద్రప్రసాద్‌తో కలిసి సినీరంగంలోకి వచ్చారు. 1988లో వచ్చిన 'జానకి రాముడు' సినిమాతో వీరికి మంచి పేరొచ్చింది. ఈ సినిమాకు శివశక్తి దత్తా స్క్రీన్‌రైటర్‌గా పనిచేశారు. బాహుబలి 1 (మమతల తల్లి, ధీవర), బాహుబలి 2 (సాహోరే బాహుబలి), ఎన్టీఆర్: కథానాయకుడు (కథానాయక), ఆర్ఆర్ఆర్ (రామం రాఘవమ్), హనుమాన్ (అంజనాద్రి థీమ్ సాంగ్), సై (నల్లా నల్లాని కళ్ల పిల్ల), ఛత్రపతి (మన్నేల తింటివిరా), రాజన్న (అమ్మా అవని) వంటి సినిమాల్లో కొన్ని పాటలకు లిరిక్స్ రాశారు.శివశక్తి దత్తాకు ముగ్గురు సంతానం. కీరవాణి, కల్యాణి మాలిక్, శివశ్రీ కంచి. ఆయనకు ఒక అన్న, అక్క, నలుగురు తమ్ముళ్లు ఉన్నారు. ఆయన తమ్ముడు ప్రముఖ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, గాయని, సంగీత దర్శకురాలు ఎం.ఎం.శ్రీలేఖకు శివశక్తి దత్తా పెద్దనాన్న.

హాలీవుడ్ హీరోయిన్ స్కార్లెట్ జోహన్సన్ అత్యధికంగా ఆర్జిస్తున్న నటిగా టైటిల్ నిలబెట్టుకున్నది. ప్రస్తుతం ఆమె నటించిన జురాసిక్ వరల్డ్ రీబర్త్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. హాలీవుడ్ మేటి నటులు రాబర్ట్ డౌనీ జూనియర్, టామ్ క్రూయిజ్‌లను కూడా దాటేసిందామె. బ్లాక్ విడో చిత్రంలో నటాషా రోమనాఫ్ పాత్రలో ఆమె నటించింది. ఆ పాత్ర నుంచి ఆమెకు భారీగా ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. ఐరన్ మ్యాన్ 2, అవెంజర్స్ ఎండ్‌గేమ్ చిత్రాలోనూ స్కార్లెట్ జోహన్సన్

# అత్యధికంగా ఆర్జిస్తున్న నటిగా స్కార్లెట్ జోహన్సన్



నటించింది.మ్యారేజ్ స్టోరీ, జోజో రాబిట్, లూసీ, హర్ చిత్రాల్లోనూ ఆమె చేసిన పాత్రలకు మంచి పేరు వచ్చింది. ఆ చిత్రాల్లో జోహన్సన్ తన వైవిధ్య నటనను ప్రదర్శించింది. బాక్సాఫీసు వద్ద కూడా ఆ చిత్రాలు రాణించాయి. సాధారణంగా మేల్ నటుల డామినేషన్ ఉండే హాలీవుడ్‌లో.. తొలిసారి ఓ హీరోయిన్ టాప్ ప్లేస్ కొట్టేసింది. వాస్తవానికి స్కార్లెట్ ఆర్జనలో మూడవ స్థానంలో ఉంది. కానీ జురాసిక్ వరల్డ్ రీబర్త్ హిట్ కావడంతో ఆమె ఏకంగా ప్రథమ స్థానానికి జంప్ చేసింది.40 ఏళ్ల స్కార్లెట్ ఇప్పటి వరకు 36 చిత్రాల్లో నటించింది. సామ్యూల్ జాక్సన్ 71, రాబర్ట్ డౌనీ జూనియర్ 45 సినిమాల్లో నటించారు.

# సోషల్ మీడియాకు బ్రేక్..



ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో చిట్‌చాట్ చేస్తుంటారు నటి శ్రుతి హాసన్. తన సినిమా విశేషాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటుంటారు. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది.

తాను కొన్ని రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు శ్రుతి హాసన్ తెలిపారు. సోమవారం ఇన్‌స్టాలో తన ఫాలోవర్స్‌ను ఉద్దేశించి ఓ పోస్ట్ చేశారు. కొన్ని రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నట్లు తెలిపారు. నిశ్శబ్దాన్ని ఆస్వాదించాలనుకుంటున్నట్లు చెప్పారు.ప్రస్తుతం శ్రుతి హాసన్ 'కూలీ'లో నటిస్తున్నారు. కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించారు. కథానాయకుడు నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. అన్నీ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# చిన్న ప్రోమోతో గట్టి హైప్ తెచ్చుకున్న 'కింగ్డమ్'

సెన్సేషనల్ స్టార్ ది విజయ్ దేవరకొండ హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన భారీ యాక్షన్ చిత్రమే "కింగ్డమ్". విజయ్ ని సరికొత్తగా ఆవిష్కరించిన ఈ సాలిడ్ ప్రాజెక్ట్ ని ఎట్టకేలకి ఈ జూలై ఆఖరులో విడుదలకి సిద్ధం చేశారు. అయితే దీనిపై విడుదల చేసిన నిమిషం లేని కూడా ఓ ప్రోమో కట్ సినిమాపై మరిన్ని అంచనాలు పెంచింది అని చెప్పవచ్చు.క్రేజీ యాక్షన్ ఎలిమెంట్స్, విజయ్ దేవరకొండలో కొన్ని షేడ్స్ లో చూపించిన విజువల్స్ కానీ గౌతమ్ టేకింగ్, అనిరుధ్ స్కోర్ ఇవన్నీ నెక్స్ట్ లెవెల్ ట్రీట్ ని ప్రామిస్ చేస్తున్నాయి. దీనితో ఇది చూసాల చూసాక మాత్రం ఇన్ని రోజులు ఆలస్యం అయ్యినా కూడా థియేటర్స్ లో బ్లాస్టింగ్ ట్రీట్ ఖాయం అనేట్టుగా ఈ సింగిల్ ప్రోమోతో కన్ఫర్మ్ అయ్యిపోయింది. ఇక ఈ జూలై 31న థియేటర్స్ లో వచ్చే సినిమా ఎలాంటి రెస్పాన్స్ ని అందుకుంటుందో చూడాలి.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.